TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL LIBRARY
OU_206210
UNIVERSAL LIBRARY

ఓ

శ్రీ రమణ మహర్షి గదితము

శ్రీ గణపతి ముని గ్రథితము

అగు

# శ్రీ రమణగీత

---

బ్రహ్మశ్రీ కేసరి వేంకటనారాయణశాస్త్రి

విరచితాంధ్ర తాత్పర్య సహితము

బ్రహ్మశ్రీ సర్వేపల్లి ప్రణవానంద నృసింహార్య

సమ్యక్కృత వివరణ సమేతమునై

శ్రీ రమణ శ్రీ చరణ శరణ

ఎట్టి విజయనాయక

ధన సాహాయ్యమున

ఆర్యవిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రితము

మదనపల్లె

తొలికూర్పు

1923

వెల 0—12—0

## ఉపోద్ఘాతము.

సదసద్వ్యక్తిహేతుస్వరూపులారా!

శ్రీరమణభగవానుని చరిత్రమును నుంచి రమణగీతోపనిషత్పరామర్శ మొనరింతునని యెంచితిని. కాని తత్ప్రతనాసంతయును నున్నప్పుడు వ్రాయుటపరము కాదని యనవలసివచ్చుచున్నది. "ఆనందమే బ్రహ్మమని తెలియవలెను" ననుగూఢోపదేశము రూఢమగుచున్నది. పరామర్శించుటెట్లు? అపారభావసంభావనాధేయమగు రమణగీతను పరామర్శింతుననుట వంటి వంత లేదు. ప్రతిపదము సారస్ఫురితమయియున్నది. వచనము భగవద్రమణగదితము, గణపతిముని గ్రథితమయి సుగుణమయియున్నది. ఇంక కావలయున దేమి? ఆవ్యక్తులెవరు? ఎవరైననేమి? తెలిసికొందమన్న వేలాకచోనదుగుడు. నన్నడుగందలచితిరేని, వినుడు. వారిరువురు నరనారాయణులు. ఆర్య జ్ఞానహీనతాపదనిర్దగ్ధ భారతీయ జనతయమండల ప్రాప్త దివ్యజ్ఞానామృతాంభోధరాగ్రదేవతలు. ఇతరులు కారు.

## ఆవశ్యకత.

భగవద్గీత గలదు. రమణగీతయేల? భగవద్గీతానువాదమనుటకు మాఱు రమణగీతయనిరా? అపూర్వవిషయమిందేమి కలదు? నామభేదమేయుండునా? పై శంకల నిరాకరించి యావశ్యకతఁ జూపవలయును. భగవదుక్తి యగుటయే యావశ్యకతయని భక్తులకుఁ జెప్పెదను. విమర్శకులకిట్లు వ్రాయుదును. వేదవేదాంగవేదాంతముల నేకధావ్యాఖ్యాతములయి జిజ్ఞాసుసందేహ నివారణాక్షమములై విశ్వాసపాత్రములు గాక విమర్శక జనులకు సత్యాన్వేషకులకు సుమహాభంగములై యున్నవి. అన్యమతసిద్ధాంతముల నరయుట కౌసహాయ్యము. వీనిని నివారించుటయెట్లు? జ్ఞానకాండమని యలసతనలవరించుకొనవలయునా? ఆదర్శకస్థితి నొందవలయునా? స్థితప్రజ్ఞుఁడేమి చేయఁదగును? మొదలగు సంశయములు గలవు. సంసారి యెట్లుండవలయును? స్త్రీహస్తుఁడేమి చేయఁదగును? వీనికిఁ బ్రత్యుత్తరమొసఁగి కలవారేరి? కలుగకపోరు. వారేవీరు. "సత్యాసత్యవివేకము వైరాగ్యసాధనము. ఆత్మనిష్ఠ బంధహానియగును". అని రమణగీత యుపక్రమింపఁబడినది. సిద్ధలోక మహిమాతిశయ వర్ణనముతో నుపసంహరింపఁబడినది. అని తాత్పర్యలింగమిందు గ్రహింపవలనుపడదు.

ఒక్కొక్క ప్రశ్నకుత్తరమును విమర్శించుకొనవలసియుండును. కావున ననేకసంశయోచ్ఛేది యని చెప్పకయె చెప్పుచున్నది. వానప్రస్థులకును, గృహస్థులకును, బ్రహ్మవాదులకును, సన్యాసులకును, సాంఖ్యులకును, శాసకులకును, భాగవతులకును, నితరులకును నందఱకు నన్నివిధముల నుపపత్తిఁజూపి, తత్తదభిరుచివిచారముచేఁ బరమపదము బోధించి యనుభూతిమార్గములఁజూపి, యసాధారణ కార్యనిర్వహణ సామర్థ్యముఁ బ్రకటించు గ్రంథము గలదా? బ్రహ్మసూత్రములున్నవి లేకేమి? అనేక విజ్ఞానేతరాభిప్రేతము. సంశయప్రోతము. నివృత్తియెట్లు? రమణగీతయే. ఇట్టి గ్రంథముదయింపవలసివచ్చెను. భగవదుక్తియగుట నత్యంతావశ్యకమగును.

## విశేషములు.

శిష్యులనేక స్థితులవారును ప్రశ్నములనేక మతములునై తదుద్ధరణార్థముగ బోధించిన బోధములు నుత్తరములు వివిధవిషయ నిర్ణాయకములని చెప్పవలయునా? ద్వైతమా? యద్వైతమా? ఏమియో సర్వమతము. ఇట్టి విషయములనేకములు గలవు. ఇదియొక యపూర్వత.

## గ్రంథప్రశంస.

బ్రహ్మసూత్రములకు, ధర్మపదమునకు, (దమ్మపదము) ఉపనిషత్తులకు, గీతలకు, అన్యమత గ్రంథములకు (బైబిలు, ఖొరాను ఇత్యాదులకు), సమన్వయ వ్యాఖ్యానము కావలయునని తలంచువారికి "రమణగీత" పఠింపఁదగుదురు. నీలకంఠ, శంకర, రామానుజ,మధ్వాది వ్యాఖ్యాతృజన హృదయవిద్య నెఱుంగుదమన్న రమణగీతఁ బఠింపవలయును. శంకరుఁడు జగత్తు నసత్యమనలేదని యెన్నెన్ని యుక్తివాదనలు లోకములోఁబుట్టలేదు. వారివారి నిష్కృష్టాభిప్రాయముల నెందఱో యాక్షేపించిరి. సంశయించిరి.

,,నాసత్యంచింత యేద్విశ్వం।
నవాస్వస్యతదన్యతాం॥"

"సిద్ధానాంకృతకృత్యానాం।
గళంతినియమాస్స్వయం॥"
"ఉపాసనాంవినాసిద్ధిర్నైవ".
"కుర్వంతిభూయస్స్వచిత్తశుద్ధయే॥"

ఇత్యాది మహావాక్యముల నరయునప్పుడట్టి సంశయ నివారకమైన గ్రంథ మిదియేయని యందుము. పంచమాధ్యాయములోని హృదయవిద్య, దశమాధ్యాయములోని సంఘవిద్య, అష్టమాధ్యాయములోని గృహాశ్రమధర్మ నిర్వచనము. "సోపానవత్పరంప్రాప్యం"; "అత్యంతపక్వచిత్తస్య క్రమాపేక్షానవిద్యతే"; అను వాక్యములలోని గంభీరాభిప్రాయమును గ్రహించి తెలియవలయును. భావసంబంధాభిల పరాపర విద్యలకు నాకరంబై సకలశాస్త్ర సాగరమై సజ్జనసేవ్యమై యొప్పు భగవద్గీత విమర్శింపఁ గడంగుదునేని మూలగ్రంథమునకు మించునని విస్తరభీతిచే విరమించుచున్నాను.

10-11-23,
B. H. School,
Madanapalle.

ఇట్లు,
భావానందుఁడు,
కాశీభట్ట కృష్ణరాయశాస్త్రి.
సాలూరు,
Vizag District.

శ్రీ రమణాయనమః

# శ్రీ అరుణాచల పంచరత్నం.

1. కరుణా పూర్ణ సుధాబ్ధే।
కబలిత ఘన విశ్వరూప కిరణావల్యా।
అరుణాచల పరమాత్మ।
న్నరుణోభవ చిత్తకంజ సువికాసాయ॥

॥తా॥ దయచే నిండిన అమృత సముద్రమా! కిరణపంక్తిచే మ్రింగబడిన గొప్ప ప్రపంచరూపము గలవాఁడవైన అరుణాచల పరమాత్మ! హృదయ పద్మము మిగుల వికసింప జేయుటకై సూర్యుఁడవు కమ్ము.

2. త్వయ్యరుణాచల సర్వం।
భూత్వాస్థిత్వా ప్రలీనమేతచ్చిత్రం।
హృద్యహమిత్యాత్మతయా।
నృత్యసి భోస్తే వదంతి హృదయంనామ॥

॥తా॥ అరుణాచలుఁడా! నీయందీ చిత్రమంతయు బుట్టి, నిలిచి, లయమగుచున్నది. ఆత్మ స్వరూపుఁడవగుటచేత హృదయమునందు "నేను" అని, ఓ స్వా! నాట్యమాడుచున్నావు. గదా! దానివలన నీకు హృదయమను పేరు గలిగెనను చున్నారు.

3. అహమితి కుత ఆయాతీ।
త్యన్విష్యాంతః ప్రవిష్టయాఽత్యమలధియా।

అవగమ్య స్వం రూపం।
శామ్యత్యరుణాచల త్వయి నదీవాబ్ధౌ॥

॥తా॥ ఆ "నేను" యనునదెచ్చటనుండి వచ్చుచున్నది యని లోపల ప్రవేశించిన నిర్మలమగు బుద్ధిచే వెదకి స్వీయమగు అనగా తనదియగు రూపమును తెలుసుకొని, అరుణాచలుఁడా! సముద్రమునందలి నదివలె ఆ "తన" రూపమునందే చేరుచున్నాడు.

4. త్యక్త్వా విషయం బాహ్యం।
రుద్ధప్రాణేన రుద్ధమనసాంతస్త్వాం॥
ధ్యాయన్పశ్యతి యోగీ।
ద్వీధితి మరుణాచల త్వయి మహీయం తే॥

॥తా॥ ఓయీ యరుణాచలుఁడా! బాహ్యవిషయములను వదలి నిరోధించిన ప్రాణముచే నిరోధింపబడిన మనస్సుచే యోగి నిన్ను లోపల ధ్యానించునట్టివేళ నీయందలి వెలుగును జూచుచున్నాడు. ఈ వెలుగు గొప్పది.

5. త్వయ్యర్పితమనసా త్వాం।
పశ్యం త్సర్వం తవాకృతితయా నశతం।
భజతేఽనన్య ప్రీత్యా।
సజయత్యరుణాచల త్వయి సుఖే మగ్నః॥

॥తా॥ నీయందర్పించిన మనస్సుచే సర్వమును నీ యాకారముగ నెప్పుడును చూచుచున్నవాఁడై, అనన్యమగు భక్తిచేత నిన్నెవ్వఁడు ధ్యానింపుచున్నాఁడో, ఓయీ యరుణాచలుఁడా! వాఁడు సుఖస్వరూపుఁడగు నీయందు మునిగినవాఁడై విజయముఁ బొందుచున్నాఁడు.

శ్రీమద్రమణ మహర్షేః।
దర్శన మరుణాచలస్య దేవగిరా।

పంచక మార్యాగీతా।
రత్నం త్విదముపనిషదాంహి॥

ఇతి దైవరాతః

॥తా॥ దేవభాషచేఁ చేయఁబడిన ఆర్యాగీతియందలి ఈ యైదుగాథల పంచకము ఉపనిషత్సంబంధమైన రత్నము. శ్రీమద్రమణమహర్షియొక్క దర్శనము.

ఇట్లు దైవరాతుఁడు.

A. V. PRESS, MADANAPALLE.

గళంతీ గంగేయం విమలతరగీత్రైవ మహతో।
నగాధీశాచ్ఛ్రీమద్రమణ ముని రూపాజ్జనిమతీ।
పథో వాణీరూపా ద్గణపతికవేర్భక్త హృదయం।
సముద్రం సంయాతి ప్రబలమలహారిణ్యనుపదం।

శ్రీ రమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## ప్రథమోఽధ్యాయః.

---

1. మహర్షిం రమణం నత్వా
కార్త్తికేయం నరాకృతిం।
మతం తస్య ప్రసన్నేన
గ్రంథే నోపనిబధ్యతే॥

**మొదటి అధ్యాయము.**

॥తా॥ మనుష్యాకృతిఁ దాల్చిన కుమారస్వామియగు రమణమహర్షికి నమస్కరించి, యతని మతంబును నిర్మలంబగు గ్రంథరూపంబుగ నొనర్చెదను.

2. ఈశపుత్రశకే రామ
భూమిసంధరామితే।
ఏకోన త్రింశద్దివసే
ద్వాదశే మాసి శీతరే

॥తా॥ 1918 క్రీస్తుశకము డిసెంబరు నెల ఇరువదితొమ్మిదియవ తేదిని.

3. ఉపవిష్టేషు సర్వేషు
శిష్యేషు నియతాత్మను।

భగవంత మృషిం సోహా।
మప్పృచ్ఛం నిర్ణయాప్తయే।

॥తా॥ సకలురగు శిష్యులు చలించని చిత్తముగలవారై కూర్చొని యుండగ సిద్ధాంతమును దెలిసుకొనునిమిత్తము భగవంతుడగు ఋషిని నేనడిగితిని.

ప్రథమః ప్రశ్నః

4. సత్యాసత్యవివేకేన
ముచ్యతే కేన లేన కిం।
ఉతాహో బంధహానాయ
విద్యతే సాధనాంతరం॥

మొదటి ప్రశ్న.

॥తా॥ ఇది సత్యమిది యసత్యమని పరామర్శించుటచేతనే ముక్తిని చెందుచున్నాడా? లేక బంధమునుండి తొలగుటకు వేఱగు సాధనమున్నదా?

ద్వితీయః ప్రశ్నః

5. కిమలం శాస్త్రచర్చైవ
జిజ్ఞాసూనాం విముక్తయే।
యథాగురూపదేశంకి
ముపాసనమపేక్షతే॥

రెండవ ప్రశ్న.

॥తా॥ ఆత్మను దెలియఁగోరువారికి ముక్తికొఱకు శాస్త్రచర్చయే చాలునా? గురూపదేశమునను సరించి యేదైన నొక యుపాసనమపేక్షింపఁబడునా?

3

## తృతీయః ప్రశ్నః

6. స్థితప్రజ్ఞః స్థితప్రజ్ఞ
స్వాత్మానం కింసమర్థయేత్ ।
విదిత్వా పరిపూర్ణత్వం
జ్ఞానస్యోపరతేరుత॥

### మూడవ ప్రశ్న.

॥తా॥ సహజస్థితిగలవాఁడు పూర్ణత్వమును తెలుసుకొనియో లేక ప్రాపంచక జ్ఞానముపరమించుటవలననో తనను సహజ స్థితి కలవానినిగా నిశ్చయించుకొనగలడా?

## చతుర్థః ప్రశ్నః

7. జ్ఞానినం కేనలింగేన
జ్ఞాతుం శక్ష్యంతి కోవిదాః।

## పంచమః ప్రశ్నః

జ్ఞానాదేవ సమాధిః కిం।
కామాయాప్యుత కల్పతే॥

### నాలుగవ ప్రశ్న.

॥తా॥ విద్వాంసులేగుర్తుచేత (నొకనిని) జ్ఞానముగలవానినిగ గన్గొనెదరు?

### అయిదవ ప్రశ్న.

యోగము జ్ఞానమాత్రసాధనమా? లేక కోరికయు గూడ సాధనమగునా?

## షష్ఠః ప్రశ్నః

8. కామేనయోగమభ్యస్య
స్థితప్రజ్ఞో భవేద్యది।

సకామో ముమ్యసాఫల్య
మధిగచ్ఛతివానవా॥

ఆరవ ప్రశ్న.

॥తా॥ కోరికనిమిత్తమై యోగమభ్యసించి వృత్తిరోధమాహాత్మ్యముచే మధ్యకాలమునందు పూర్ణ జ్ఞానసిద్ధి లటస్థించినయెడల నతనికి పిమ్మట మొదటి కోరిక ఫలించునా?

9. ఏవం మమ గురుః ప్రశ్నా
నాకర్ణ్య కరుణానిధిః।
అబ్రవీత్సంశయచ్ఛేదీ
రమణో భగవానృషిః॥

॥తా॥ దయాసముద్రుడును, సంశయములఁ బోగొట్టువాడును, భగవంతుడును, గురువుంగు రమణమహర్షి యివ్విధముగ నేనడిగిన ప్రశ్నలవిని బదులు చెప్పెను.

ప్రథమ ప్రశ్నస్యోత్తరం.

10. మోచయేత్స కలాన్బంధా
నాత్మనిష్ఠైవ కేవలం।
సత్యాసత్య వివేకంతు
ప్రాహుర్వైరాగ్యసాధనం॥

మొదటి ప్రశ్న కుత్తరము.

॥తా॥ ఆత్మయందలి నిలుకడ యొక్కటియె సకల బంధములఁ బోగొట్టును. సత్యమును అసత్యమును విమర్శించి వేఱుపఱచి తెలుసుకొనుటను వైరాగ్యమునకు సాధనమని చెప్పుచున్నారు.

11. సదాతిష్ఠతి గంభీరో
జ్ఞానీ కేవల మాత్మని।
నాసత్యం చింత యేద్విశ్వం
నవాస్వస్య తదన్యతాం॥

॥తా॥ జ్ఞాని యాత్మయందే గంభీరుడై యెప్పుడు నిలకడఁ జెంది యుంటు న్నాడు. ప్రపంచమును యసత్యమని తలచడు. ప్రపంచము తనకంటె వేఱనియుఁ దలచడు.

ద్వితీయ ప్రశ్నస్యోత్తరం.

12. నసంసిద్ధి ర్విజిజ్ఞాసోః
కేవలం శాస్త్రిచర్చయా।
ఉపాసనంవినాసిద్ధి
ర్నైవస్యాదితినిర్ణయః॥

రెండవ ప్రశ్నకుత్తరము.

॥తా॥ ఆత్మ నెఱుగ దలచిన వానికి కేవలము శాస్త్రిశోధనచేత సిద్ధి గలుగదు. ఉపాసనలేక సిద్ధి కలుగదని సిద్ధాంతము.

13. అభ్యాసకాలేసహజాం
స్థితింప్రాహురుపాసనం।
సిద్ధిం స్థిరాం యదాగచ్ఛేత్
సైవజ్ఞానంతదోచ్యతే॥

॥తా॥ అభ్యాసకాలమందలి సహజమగు నిలకడను యుపాసనయని చెప్పు చున్నారు. ఆ నిలకడ ఎప్పుడు స్థిరమగు సిద్ధిని పొందునో అప్పుడదియే జ్ఞానమని చెప్పఁబడుచున్నది.

14. విషయా౯ సంపరిత్యజ్య
స్వస్వభావేనసంస్థితిః।
జ్ఞానజ్వాలా కృతిః ప్రోక్తా
సహజాస్థితిరాత్మనః॥

॥తా॥ ఆత్మకు విషయముల వదలి జ్ఞానజ్వాలాకారమైన స్వాభావికమగు నిలకడ సహజస్థితి యనబడుచున్నది.

## తృతీయ ప్రశ్నస్యోత్తరం.

15. నిర్వాసనేనమౌనేన
స్థిరాయాం సహజస్థితౌ।
జ్ఞానీజ్ఞానినమాత్మానం
నిస్సందేహస్సమర్థయేత్॥

మూడవ ప్రశ్నకుత్తరము.

॥తా॥ వాసనారహితమగు [మునియొక్క భావమగు] మౌనముచేత సహజమగు స్థితి స్థిరముకాగా జ్ఞాని తనను సందేహములేక జ్ఞానినిగా నిశ్చయించుకొనగలడు.

## చతుర్థ ప్రశ్నస్యోత్తరం.

16. సర్వభూత సమత్వేన
లింగేనజ్ఞానమూహ్యతాం।

## పంచమ ప్రశ్నస్యోత్తరం.

కామారబ్ధస్సమాధిస్తు
కామం ఫలతి నిశ్చితం॥

(నాలుగవ ప్రశ్న కుత్తరము).

॥తా॥ సర్వ భూతములయందు పక్షపాతములేక మెలగుట యను గుర్తుచేత (నొకనికి) జ్ఞానమున్నదని యూహించవలయును.

(అయిదవ ప్రశ్నకుత్తరము).

కోరికకై సమాధియోగమభ్యసించిన వానికి నిశ్చయముగా కోరిక ఫలింపుచున్నది.

షష్ఠ ప్రశ్నస్యోత్తరం.

17. కామేన యోగమభ్యస్య
స్థిత ప్రజ్ఞోభవేద్యది।
సకామోఽముష్య సాఫల్యం
గచ్ఛన్నపినహర్షయేత్॥

ఆరవ ప్రశ్నకుత్తరము.

॥తా॥ కోరికఁ బొంద యోగమభ్యసించి మధ్యయందు పూర్ణ జ్ఞానియైన యెడల మొదటి కోరిక యతనికి ఫలించును, గాని దానిచే నతడు సంతసింపడు.

ఇతి శ్రీరమణ గీతాసు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే
రమణాంతేవాసినో వాసిష్ఠస్య గణపతే
రుపనిబంధే ప్రథమోఽధ్యాయః॥

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు శ్రీరమణ గీతల యందు
రమణ శిష్యుడును వాసిష్ఠుండునగు గణపతిచేఁ
జేయబడిన గ్రంథమున మొదటి అధ్యాయము.

# ౦

## శ్రీ రమణాయనమః

## శ్రీ రమణ గీతా.

### ద్వితీయోధ్యాయః.

1. ఈశపుత్ర శకే బాణ
భూమినంద ధరామితే।
చాతుర్మాస్యే జగౌసారం
సంగృహ్య భగవాన్ ఋషిః॥

**రెండవ అధ్యాయము.**

॥తా॥ 1915 క్రీస్తుశకము చాతుర్మాస్యములో సారమును సంగ్రహించి భగవంతుఁడగు ఋషి యీక్రింది శ్లోకముచే గీర్తించెను.

2. "హృదయ కుహరమధ్యే
కేవలం బ్రహ్మమాత్రం।
హ్యహమహమితి సాక్షా
దాత్మరూపేణ భాతి॥
హృదివిశ మనసాస్వం
చిన్వతా మజ్జతా వా।
పవనచలన రోధా
దాత్మనిష్ఠో భవత్వం॥"

॥తా॥ హృదయమను గుహయొక్క మధ్యమున కేవలము బ్రహ్మమే "నేను నేను"ని ప్రత్యక్షముగ యాత్మరూపముగ ప్రకాశింపుచున్నది. కదా! ఆత్మను గురించి వెదకుచున్న లేక మునుగుచున్న మనస్సుచే హృదయమున ప్రవేశింపుము; లేక ప్రాణవృత్తి నిరోధమువలన నీవాత్మయందు నిలకడఁ గలవాఁడవు గమ్ము.

3. శ్లో॥ం భగవతోవక్త్రా
న్మహర్షే రిమముద్గతం।
శ్రుత్యంత సారం యోవేద
సంశయో నాస్య జాతుచిత్॥

॥తా॥ భగవంతుఁడగు రమణఋషి ముఖమునుండి బయలువెడలిన వేదాంత సారభూతమగు నీశ్లోకము నెవఁడు తెలుసుకొనునో యతని కెప్పుడును సంశయము గలుగదు.

4. అత్రశ్లోకే భగవతా
పూర్వార్ధే స్థానమీరితం।
శారీరకస్య దృశ్యేస్మిన్
శరీరే పాంచభౌతికే॥

॥తా॥ దృశ్యమగునదియు పంచభూతములచే నేర్పడిన ఈశరీరము నాశ్రయించిన యాత్మయొక్క స్థానమును భగవంతుఁడీశ్లోకమున పూర్వార్ధమందు (హృదయగుహారమధ్యమని) వచించెను.

5. తత్రైవలక్షణం చోక్తం
ద్వైత మీశాచవారితం।
ఉక్తంచాప్యపరోక్షత్వం
నానాలింగ నిబర్హణం॥

॥తా॥ ఆ పూర్వార్ధమునందే లక్షణమును వచించెను. జీవేశ్వర భేదమును బోగొట్టెను. అనేక చిహ్నములనుండి తొలగినదగు ప్రత్యక్షభావమును వచించెను.

6. ఉపదేశే ద్వితీయార్ధే
శిష్యాభ్యాసకృతే కృతః।
త్రేతాభిన్నేనమార్గేణ
తత్త్వైక్యం సమీయుషా॥

॥తా॥ ద్వితీయార్ధమునందు మూడు విధములుగ భేదమును జెందియున్నను, తత్త్వమువలన ఏకత్వము నొందిన మార్గముచే శిష్యులకభ్యాసమగుటకై [illegible]మొనర్చెను.

7. ఉపాయో మార్గణాభిఖ్యః
ప్రథమస్సం ప్రకీర్తితః।
ద్వితీయో మజ్జనాభిఖ్యః
ప్రాణరోధస్తృతీయకః॥

॥తా॥ ఆత్మను వెదకుటయు, [illegible] యందే మునుగుటయు, ప్రాణమును స్థిరపఱుచుటయు ఆత్మను కన్గొనుటకైనట్టి మూడుపాయములుపదేశింపబడెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
ద్వితీయోఽధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణ గీతల యందు రమణ శిష్యుండును
వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున రెండవ అధ్యాయము

0

శ్రీ రమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## తృతీయోఽధ్యాయః.

---

1. దైవరాతస్యసంవాద
మాచార్య రమణస్యచ।
నిబధ్నిమస్తృతీయేస్మిన్
అధ్యాయేవిదుషాంముదే॥

॥తా॥ దైవరాతునికిని యాచార్యుఁడగు రమణునికిని జరిగిన సంవాదమును ఈ మూడవ యధ్యాయమున విద్వాంసులు సంతసించుటకై చెప్పుచున్నారము.

దైవరాత ఉవాచ.

2. కింకర్తవ్యంమనుష్యస్య
ప్రధానమిహసంసృతౌ।
ఏకంనిర్ధార్యభగవాన్
తన్మేవ్యాఖ్యాతుమర్హతి॥

దైవరాతుని వాక్యము.

॥తా॥ మనుష్యునకీసంసారమున ముఖ్యముగ జేయఁదగిన కార్యమెద్దియో, ఓ భగవంతుఁడా! నాకు విస్తరించి చెప్పుము.

భగవానువాచ.

3. స్వస్యస్వరూపం విజ్ఞేయం
ప్రధానంమహదిచ్ఛతా।
ప్రతిష్ఠాయత్రసర్వేషాం
ఫలానాముతకర్మణాం॥

భగవంతుని వాక్యము.

॥తా॥ గొప్పతనము నిచ్ఛించు వానిచే యెచ్చట సకలమునైన ఫలములును కర్మలును గాపురముండునో యాతనదగు యాత్మరూపము ప్రధానవిజ్ఞేయము.

దైవరాత ఉవాచ.

4. స్వస్యస్వరూపవిజ్ఞానే
సాధనంకింపమాసతః।
సిద్ధ్యేత్కేన ప్రయత్నేన
ప్రత్యగ్దృష్టిః మహీయసీ॥

దైవరాతుని వాక్యము.

॥తా॥ సంగ్రహముగా నిన్ను తాదెలిసికొను సాధనమెద్ది? ఏప్రయత్నముచే మిగుల గొప్పదగు ప్రత్యగ్దృష్టి (తన్నుదా చూచుట) లభించును.

భగవానువాచ.

5. విషయేభ్యః పరావృత్య
వృత్తీస్సర్వాఃప్రయత్నతః।
విమర్శే కేవలంతిష్ఠే
దచలేనిరుపాధికే॥

భగవంతుని వాక్యము

॥తా॥ ప్రయత్నముచే సర్వ్యాఘులను వ్యాపారములను విషయములను భోగములను నుంచి మరలించి (అనగ తొలగించి) చలించనిదియు విషయము లేనిదియునగు కేవల విమర్శయందే నిలకడ జెంది యుండవలయును.

6. స్వస్యస్వరూపవిజ్ఞానే
సాధనం తత్సమాసతః।
సిద్ధేస్తే నైవయత్నేన
ప్రత్యగ్దృష్టిర్మహీయసీ॥

॥తా॥ తనయొక్క స్వాత్మస్వరూపమును దెలిసికొనుటకు మున్ను జేర్కొనఁబడినదియె సంగ్రహముగ సాధనము. ఆ ప్రయత్నముచేతనే మిగుల గొప్పదగు ప్రత్యగ్దృష్టి సిద్ధింపుచున్నది. [అనగా, తన (ఆత్మ) బింబమును (ఆత్మయగు) తాను చూచుట కలుగుచున్నది].

దైవరాత ఉవాచ.

7. యావత్సిద్ధిర్భవేన్నౄణాం
యోగస్య మునిపుంజవ।
తావత్తం నియమాః కాలం
కిం యత్నముపకుర్వతే॥

దైవరాతుని వాక్యము

॥తా॥ ఓ మునిశ్రేష్ఠుఁడా! యెంతకాలములోగ మనుష్యులకు యోగసిద్ధి కలుగునో యంతకాలమువఱకు యా యోగ ప్రయత్నమునకు నియమములు ప్రకార మొనర్చుచున్నవా?

భగవానువాచ.

8. ప్రయత్నముపకుర్వంతి
నియమాయుంజతాంసతాం।
సిద్ధానాంకృతకృత్యానాం
గలంతినియమాస్స్వయం॥

భగవంతుని వాక్యము.

॥తా॥ యోగమభ్యసింపుచున్న సత్పురుషులయొక్క యోగప్రయత్నమునకు నియమములు తోడ్పడుచున్నవి; పట్టుదలను సాధించిన, సిద్ధులనుండి నియమములు స్వయంతటనె తొలఁగుచున్నవి.

శైవరాత ఉవాచ.

9. కేనలేనవినుర్నేన
స్థిరేణ నిరుపాధినా।
యథాసిద్ధిస్తథామంత్రైః
జప్తైస్సిద్ధిర్భవేన్నవా॥

శైవరాతుని వాక్యము.

॥తా॥ ఉపాధిరహితమగు స్థిరమైన కేవల విమర్శచే సిద్ధి గలిగినటు మంత్రజపములచే సిద్ధి కలుగునా? లేదా?

భగవానువాచ.

10. అచంచలేనమనసా
మంత్రైర్జప్తైర్నిరంతరం।

సిద్ధిస్స్యాత్ శ్రద్ధధానానాం
జప్తేన ప్రణవేనవా॥

భగవంతుని వాక్యము.

॥తా॥ ఆచంచలమగు మనస్సుచే విడతెగక జపించిన మంత్రముచేనైనను ప్రణవజపముచేనైనను, శ్రద్ధగలవారికి సిద్ధి యొదవును.

11. వృత్తిర్జపేనమంత్రాణాం
శుద్ధస్య ప్రణవస్యవా।
విషయేభ్యః పరావృత్తా
స్వస్వరూపాత్మికాభవేత్॥

॥తా॥ మంత్రముయొక్కగాని శుద్ధప్రణవముయొక్కగాని జపముచే విషయములనుండి తొలగిన వ్యాపారము తనయొక్క యాత్మస్వరూపములో నైక్యముం జెందినదగును.

12. ఈశపుత్ర శ
భూమినందధరామితే।
స ప్తమే స ప్తమేసోయం
సంవాదో భవదద్భుతః॥

॥తా॥ 1917 క్రీస్తుశకము జ్యూలై యేడవ తేదీని యీ అద్భుత సంవాదము జరిగెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
తృతీయోఽధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు రమణశిష్యుడును
వాసిష్ఠుండునగు గణపతిచే చేయబడిన
గ్రంథమున మూడవ అధ్యాయము.

0

# శ్రీ రమణాయనమః

---

## చతుర్థోఽధ్యాయః

---

### ప్రథమః ప్రశ్నః

---

1. అహంబ్రహ్మాస్మీతి వృత్తిః
కింజ్ఞానం మునికుంజర।
ఉతబ్రహ్మాహమితి ధీః
ధీరహం సర్వమిత్యుత॥

నాలుగవ అధ్యాయము.

మొదటి ప్రశ్న.

తా॥ మునిశ్రేష్ఠుఁడా! "నేను బ్రహ్మమగుచున్నాను" అను వృత్తి జ్ఞానమా? లేక "బ్రహ్మము నేను" యను బుద్ధి జ్ఞానమా? "నేను సర్వము" అను బుద్ధియా?

2. అథవాసకలంచైతత్
బ్రహ్మేతి జ్ఞానముచ్యతే।
అస్మాత్ వృత్తిచతుష్కాద్వా
కిమన్యజ్ఞానం విలక్షణం॥

॥తా॥ మఱియు "ఈ సర్వప్రపంచమును బ్రహ్మ" మనునది జ్ఞానమా? ఈ నాలుగు వృత్తులకంటె విలక్షణమగునదియే జ్ఞానమా?

అస్యోత్తరం.

3. ఇమంమమగురుఃప్రశ్న
మంతేవాసినఆదరాత్।
ఆకర్ణ్యరమణోవాక్య
మువాచభగవాన్మునిః॥

ఉత్తరము.

॥తా॥ శిష్యుఁడగు నాయొక్క ఈ ప్రశ్న నాదరముచే విని భగవంతుఁడును గురువునగు రమణఋషి ప్రత్యుత్తరమును వచించెను.

4. వృత్తయోభావనా ఏవ
సర్వాఏతానసంశయః।
స్వరూపావస్థితింశుద్ధాం
జ్ఞానమాహుర్మనీషిణః॥

॥తా॥ ఈ సకలమూలగు వృత్తులు తలంపులేను. సంశయములేదు. విద్వాంసులు పరిశుద్ధమగు యాత్మస్వరూపమునందలి నిలకడను జ్ఞానమని చెప్పుచున్నారు.

ద్వితీయఃప్రశ్నః

5. గురోర్వచస్తదాకర్ణ్య
సంశయచ్ఛేదకారకం।
అపృచ్ఛంపునరేవాహ
మన్యంసంశయముద్గతం॥

రెండవ ప్రశ్న.

॥తా॥ సంశయమును బోగొట్టు గురువుయొక్క యామాటను విని తిరుగ వేఱుగు సంశయమును గురించి యడిగితిని.

6. వృత్తివ్యాప్యంభవేద్బ్రహ్మ
నవానాథతపస్వినాం।
ఇమం మే హృదిసంజాతం
సంశయంఛేత్తుమర్హసి॥

॥తా॥ తపస్వులయొక్క పతివగు ఓ ఋషీ! వృత్తిచే బ్రహ్మ వ్యాపింపబడునా కాదా? నాయొక్క హృదయమునఁ గలిగిన ఈ సంశయమునుఁ బోగొట్టనర్హుఁడగుచున్నావు.

అస్యోత్తరం.

7. తమిమంప్రశ్నమాకర్ణ్య
మిత్రమంఘ్రిజుషాం ఋషిః।
అభిషిచ్యకటాక్షేణ
మామిదంవాక్యమబ్రవీత్॥

ఉత్తరము.

॥తా॥ ఈ ప్రశ్న వినితనయొక్క పాదసేవకులకు మిత్రమగు నన్ను క్రీగంటిజూచి, ఋషి పలికెను.

8. స్వాత్మభూతంయదిబ్రహ్మ
జ్ఞాతుంవృత్తిఃప్రవర్తతే।
స్వాత్మాకారాతదాభూత్వా
నపృథక్ప్రతితిష్ఠతి॥

॥తా॥ వృత్తి తనయొక్క యాత్మయైన బ్రహ్మను తెలుసుకొనుటకు మెలగుచున్నట్టాయెనా యప్పుడు ఆయాత్మతో నైక్యమును జెందినదై యాత్మకంటె వేఱుగ నుండదు.

9. అయంప్రాగుక్తపవాబ్దే
సప్తమే త్వేకవింశకే।
అభవస్స్వామితగ్రంథః
సంవాదోరోమహర్షణః॥

॥తా॥ ఈ చిన్నదగు మాగంభీర సంవాదము 1917 జ్యూలై యిరువది యొకటియవ తేదీని జరిగెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
చతుర్థోధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు రమణశిష్యుడును
వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున నాలుగవ అధ్యాయము

0

శ్రీ రమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## పంచమోధ్యాయః.

---

1. ప్రాగుక్తేష్టమేమాసి
నవమేదివసేనిశి।
ఉపన్యసితవాన్సమ్య
గుద్దిశ్యహృదయంమునిః॥

అయిదవఅధ్యాయము.

॥తా॥ మున్ను చెప్పఁబడిన వత్సరమున ఎనిమిదవ నెలయందు తొమ్మిదవ దినమున రాత్రి ఋషి హృదయమును గురించి యుపన్యసించెను.

2. నిర్గచ్ఛంతియతస్సర్వా
వృత్తయోదేహధారిణాం।
హృదయంతత్సమాఖ్యాతం
భావనాకృతివర్ణనం॥

॥తా॥ దేహధారులకు సకలములగు వ్యాపారము లెచ్చటనుంచి బయలుఁ వెడలుచున్నవో అదియె హృదయమనబడును. ఆకారవర్ణనము కేవల భావన.

3. అహంవృత్తిస్సమస్తానాం
వృత్తీనాంమూలముచ్యతే।
నిర్గచ్ఛతియతోఽహంధీః
హృదయంతత్సమాసతః॥

॥తా॥ సకలవృత్తులకు "నేన"ను వృత్తి మూలమని చెప్పబడుచున్నది. "నేన"ను బుద్ధి ఎచ్చటనుండి బయలువెడలుచున్నదో యదియె హృదయము.

4. హృదయస్యయదిస్థానం
భవేచ్ఛక్రమనాహతం।
మూలాధారంసమారభ్య
యోగస్యోపక్రమఃకుతః॥

॥తా॥ హృదయమునకు అనాహతచక్రమే స్థానమైనయెడల మూలాధారము నుండి యోగారంభమెట్లు సిద్ధించును?

5. అస్యాన్యేవతతోఽరక్త
పిండాద్ధృదయముచ్యతే।
అయంహృదితివృత్త్యాత
దాత్మనోరూపమీరితం॥

॥తా॥ ఆ రక్తపిండముకంటె హృదయము వేఱగునదియే. హృత్ + అయం=హృదయం. అను పదవిభాగముచే ఆత్మరూపము హృదయమని చెప్పబడుచున్నది.

6. తస్యదక్షిణతోధామ
హృత్పీఠేనైవవామతః।

తస్మాత్ ప్రవహతి జ్యోతిః
సహస్రారం సుషుమ్నయా॥

॥తా॥ హృత్ఫలకమునందు హృదయము కుడి వైపుననున్నది. ఎడమ వైపున కాదు. ఆ హృదయస్థానమునుండి సుషుమ్నా నాడియొక్క మార్గముగ జ్యోతిస్సు (వెలుతురు) సహస్రారమునకు ప్రవహింపుచున్నది.

7. సర్వం దేహం సహస్రారా
త్తదాలోకానుభూతయః।
తాః ప్రపశ్యన్ వి భేదేన
సంసారీ మనుజో భవేత్॥

॥తా॥ ఆ జ్యోతిస్సు సహస్రారమునుంచి దేహమునందంతయు (నాడుల ద్వారా) ప్రసరింపుచున్నది. [అనగా యా జ్యోతి దశేంద్రియములద్వారా వెలి ప్రవాహము గలదగుచున్నది]. అప్పుడు లోకానుభవములు కలుగుచున్నవి. మనుష్యుఁడాలోకానుభవములను యాత్మప్రకాశముకంటె వేఱని తలచెనా సంసారమునం జిక్కికొనును.

8. ఆత్మస్థస్య సహస్రారం
శుద్ధం జ్యోతిర్మయం భవేత్।
తత్రజీవేన్న సంకల్పో
యది సాన్నిధ్యతః పతేత్॥

॥తా॥ ఆత్మయందు నిలకడఁ జెందిన వానియొక్క సహస్రారము శుద్ధమై జ్యోతిస్వరూపమగును. సాన్నిధ్యబలమువల్ల దానియందు పడిన సంకల్పముజీవించదు.

9. విజ్ఞాయమాన విషయం
సన్నికర్షేణయద్యపి।

నభవేద్యోగభంగాయం
భేదస్యాగ్రహణేమనః॥

॥తా॥ మనస్సు సాన్నిధ్యముచే లోక విషయంబులఁ దెలిసికొనుచున్నను భేదమును గ్రహింపనప్పుడు యోగమునకు భంగము కలుగదు.

10. గృహ్ణాతోపిస్థిరైకాధీ
స్సహజాస్థితిరుచ్యతే।
నిర్వికల్పస్సమాధిస్తు
విషయాసన్నిధౌభవేత్॥

॥తా॥ విషయములను గ్రహించునపుడుకూడ స్థిరంబైన ఏకాకారబుద్ధిసహజ స్థితి యని చెప్పబడుచున్నది. విషయములను గ్రహింపనపుడు నిర్వికల్ప సమాధి గలుగును.

11. అండంవపుషినిశ్శేషం
నిశ్శేషంహృదయేవపుః।
తస్మాదండస్యసర్వస్య
హృదయంరూపసంగ్రహః॥

॥తా॥ శరీరమున మిగత లేనిదిగ యండముండును. హృదయమున శరీరము మిగతలేక యుండును. అందువలన సర్వమగు యండముయొక్క రూపసంగ్రహము హృదయము.

12. భువనంమనసోనాన్య
దన్యన్నహృదయాన్మనః।

అశేషాహృదయేతస్మి
త్కథాపరిసమాప్యతే॥

॥తా॥ భువనం మనస్సుకంటె వేఱైనది గాదు. మనస్సు హృదయమున కంటె వేఱగునది గాదు. అందువలన హృదయమున సర్వప్రపంచకథయు ముగింపఁబడుచున్నది.

13. కీర్త్యతేహృదయంపిండే
యథాండేభానుమండలం।
మనస్సహస్రారగతం
బింబంచాంద్రమసంయథా॥

॥తా॥ బ్రహ్మాండమున సూర్యమండలమువలె, పిండాండమున హృదయాండమున్నది. అండమున చంద్రబింబమువలె పిండమున సహస్రారగతంబగు మనంబున్నది.

14. యథాదదాతితపనః
తేజఃకైరవబంధవే।
ఇదంవితరతిజ్యోతిః
హృదయంమనసేతథా।

॥తా॥ తేజస్సును చంద్రునికి సూర్యుఁడిచ్చినటుల, హృదయము మనస్సునకు వెలుతురు నిచ్చుచున్నది.

15. హృద్యసన్నిహితోమర్త్యః
మనఃకేవలమీక్షతే।
అసన్నికర్షేసూర్యస్య
రాత్రౌచంద్రే యథామహః

॥తా॥ సూర్యునియొక్క పరోక్షమున రాత్రికాలమున చంద్రునియందలి తేజస్సునువలె, హృదయముయొక్క పరోక్షమున మనుజుఁడు మనస్సును మాత్రము చూచుచున్నాడు.

16. అపశ్యన్ తేజసోమూలం
స్వరూపంసత్యమాత్మనః।
మనసాచపృథక్పశ్యన్
భావాన్నశ్యతిపామరః।

"భ్రామ్యతి"-అనిపాఠాంతరము.

॥తా॥ తేజస్సునకు మూలమును సత్యమునగు యాత్మయొక్క స్వరూపమును కన్గొనినవాఁడై భావములను వేఱుగా మనస్సుచే చూచుచూ పామరుఁడు నశించుచున్నాడు. (లేక భ్రమించుచున్నాడు).

17. హృదిసన్నిహితోజ్ఞానీ
లీనంహృదయతేజసి।
ఈక్షతేమానసం తేజః
దివాభానావివైందవం॥

॥తా॥ జ్ఞానియగువాఁడు హృదయసన్నిధానమున మెలగుచున్నవాఁడై హృదయతేజస్సునందిమిడియున్న మానసంబగు తేజంబును పగలు సూర్యునియందిమిడియున్న చంద్రుని తేజమును వలె కన్గొనుచున్నాడు.

18. ప్రజ్ఞానస్యప్రయోక్తారః
వాచ్యమర్థంమనోవిదుః।
అర్థంతులక్ష్యంహృదయం
హృదయాన్నాపరఃపరః॥

"ప్రవేత్తారః"-అనిపాఠాంతరము.

॥తా॥ ప్రమోక్తలు (విద్వాంసులు) మనస్సును జ్ఞానమునరు వాచ్యార్థమని వచింపుచున్నారు. హృదయమును లక్ష్యార్థమని చెప్పుచున్నారు. హృదయమున కంటె ఈశ్వరుఁడు వేఱులేదు.

19. దృగ్దృశ్యభేదధీరేషా
మనసిప్రతితిష్ఠతి।
హృదయేవర్తమానానాం
దృగ్దృశ్యైకతాంవ్రజేత్ ॥

"శ్యంచైె"-ఇతిపాఠాంతరము.

॥తా॥ చూచునది చూడఁబడినదను భేదబుద్ధి మనస్సునందున్నది. హృదయమున (ఆత్మయందు) మెలఁగుచున్నవారికి దృష్టదృశ్యములందు అయిక్యముఁగలుగును.

20. మూర్ఛానిద్రాతిసంతోష
శోకావేశభయాదిభిః।
నిమిత్తైరాహతావృత్తిః
స్వస్థానంహృదయంవ్రజేత్ ॥

॥తా॥ మూర్ఛ నిద్ర గొప్ప సంతోషము దుఃఖము ఆవేశము భయము మున్నగు నిమిత్తములచే గొట్టబడినదగు వృత్తి తన తావగు హృదయమునఁ జేరును

21. తదానజ్ఞాయతేప్రాప్తిః
హృదయస్యశరీరిణా।
విజ్ఞాయతేసమాధౌతు
నామభేదోనిమిత్తతః॥

||తా|| ఆ సమయమున శరీరులకు హృదయముయొక్క సంబంధముఁ దెలియదు. సమాధియందైతేను దెలియుచున్నది. నామభేదము నిమిత్తభేదముచే గలిగినది.

[ఈ కారణంబున మూర్ఛ క్రోధాది గుణంబులచే గొట్టుబడిన మనసు గలవానికిద్దియు దోచుటలేదు. మనసు హృదయమున రెండు విధములుగ లీనమగును. మొదటిది రాగాది గుణంబులచేఁ గొట్టుబడుట. మనస్సు ధ్యానసమాధి ననుసరించుటచేత. ఇది యాత్మజ్ఞానవృత్తి].

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో వా
సిష్ఠస్య గణపతే రుపనిబంధే
పంచమోఽధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు రమణశిష్యుడును
వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున అయిదవ అధ్యాయము.

---

0

శ్రీ రమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## షష్ఠోధ్యాయః.

---

1. నిరూప్యహృదయస్యైవం
తత్త్వంతత్త్వవిదాంవరః।
మనసోనిగ్రహోపాయ
మవదద్రమణోమునిః॥

### ఆరవ అధ్యాయము.

॥తా॥ హృదయముయొక్క తత్త్వమునిట్లు నిరూపించి తత్త్వవేత్తలలో గొప్పవాఁడగు రమణఋషి మనస్సును నిగ్రహించు యుపాయమును వచించెను.

2. నిత్యవృత్తిమతాంనౄణాం
విషయాసక్తచేతసాం।
వాసనానాం బలీయస్త్వా
న్మనోదుర్నిగ్రహంభవేత్॥

॥తా॥ విషయములందాసక్తమగు చిత్తము గలవారును ఎడతెగని వ్యాపారముఁ గలవారైన మనుజులయొక్క మనస్సు దుర్వాసనలచే బలిష్ఠమగుటవలన లోఁబఱచుకొనుట కలవిగానిదిగ యుండును.

3. చపలంతన్నిగృహ్ణీయా
త్ప్రాణరోధేనమానసమ్।
పాశబద్ధోయథాజంతు
స్తదాచేతోనచేష్టతే॥

॥తా॥ చలంబగు ప్రాణవాయువు నడ్డగించి చంచలంబగు ఆ మానసంబును లోబఱచుకొనవలయును. అప్పుడు త్రాటిచే గట్టిన పశువువలె మనస్సు చలించదు.

4. ప్రాణరోధేనవృత్తీనాం
నిరోధస్సాధితోభవేత్॥
వృత్తిరోధేనవృత్తీనాం
జన్మస్థానే స్థితోభవేత్॥

॥తా॥ చలంబగు ప్రాణమును యడ్డగించుటచే వృత్తుల నడ్డగింపబడును. వృత్తుల నడ్డగించుటచే యావృత్తులు బుట్టిన తావగు, హృదయమున నిలకడ జెందిన వాడగును.

5. ప్రాణరోధశ్చమనసా
ప్రాణస్యప్రత్యవేక్షణాం।
కుంభకంసిద్ధ్యతిహ్యేవం
సతతప్రత్యవేక్షణాత్॥

॥తా॥ మనస్సుచే ప్రాణరూపమగు వాయువు నెదురుచూచుటయె ప్రాణరోధము. ఇటుల యెడతెగక ప్రాణవాయువును ఎదురుచూచుటచే కుంభకము గలుగుచున్నది.

6. యేషాం నైతేనవిధినా
శక్తిఃకుంభకసాధనే।
హఠయోగవిధానేన
తేషాంకుంభకమిష్యతే॥

॥తా॥ ఎవ్వరికివ్విధముగ కుంభకమును సాధించుటకు శక్తి చాలదో వారికి హఠయోగము ననుసరించినయెడల కుంభక మేర్పడును.

7. ఏకదా రేచకంకుర్యాత్
కుర్యాత్పూరకమేకదా।
కుంభకంతుచతుర్వారం
నాడీశుద్ధిర్భవేత్తతః॥

॥తా॥ గాలిని ఒకతూరిపూరించి (నించి) యొక తూరి రేచించి (విడిచి) నాలుగు తూరులు కుంభించ (చేర్చ) వలయును. ఇందుచే నాడీశుద్ధి గలుగును. [అనగా, గాయత్రీమంత్రమునొకతూరి యుచ్ఛరించగల కాలపరిమితిని యొక మాత్రగ నుంచుకొనవలయును. ఇటుల వాయువుయొక్క పూరకమునకొకమాత్రకాలమును, కుంభకమునకు నాలుగుమాత్రల కాలమును, రేచకమునకు నొక మాత్రకాలమును యుపయోగింపవలయును].

8. ప్రాణోనాడీషుశుద్ధాసు
నిరుద్ధఃక్రమశోభవేత్।
ప్రాణస్యసర్వథారోధ
శ్శుద్ధంకుంభకముచ్యతే॥

॥తా॥ నాడులు శుద్ధములాయెనా క్రమముగ ప్రాణవాయువు నడ్డగింప వచ్చును. అన్ని విధముల ప్రాణవాయువు నడ్డగింగుటను శుద్ధమగు కుంభకమని చెప్పుచున్నారు.

9. త్యాగం దేహాత్మభావస్య
రేచకం జ్ఞానినః పరే।
పూరకం మార్గణం స్వస్య
కుంభకం సహజస్థితిం॥

॥తా॥ కొందరు జ్ఞానులు దేహమే యాత్మయను భావమును వదలుటను రేచకమనియు, తన్ను దా వెదకికొనుటను పూరకమనియు, తనయొక్క సహజమగు నిలకడను కుంభకమనియు వచింపుచున్నారు.

10. జపేనవాథమంత్రాణాం
మనసోనిగ్రహోభవేత్।
మానసేనతదామంత్రః
ప్రాణేనైకతాంవ్రజేత్॥

॥తా॥ ప్రణవజపము నామజపము మంత్రజపములచే మనస్సుయొక్క నిలకడ గలుగును. అప్పుడు మనస్సులో మంత్రప్రాణములైక్యముఁ జెందును.

11. మంత్రాక్షరాణాంప్రాణేన
సాయుజ్యంధ్యానముచ్యతే।
సహజస్థితయేధ్యానం
దృఢభూమిప్రకల్పతే।

॥తా॥ ప్రాణముతో మంత్రాక్షరములు అయిక్యముఁ జెందుటయే ధ్యానము. దృఢధ్యానమే సహజస్థితిని గలుగజేయును.

12. సహవాసేనమహతాం
సతామారూఢచేతసాం।

క్రియమాణేన వా నిత్యం
స్థానే లీనం మనో భవేత్ ॥

॥తా॥ ఆత్మచే సారోహింపఁబడిన చిత్తముఁ గలవారును సత్పురుషులు నైన మహాత్ములలో సహవాసమొనర్చుచున్న యెడల మనస్సు ఆత్మయొక్క నిలుకడ యందైక్యముఁ జెందిన వాఁడగును.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
షష్ఠోఽధ్యాయః.

ఇట్టుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు రమణశిష్యుఁడును
వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున ఆరవ అధ్యాయము.

O

శ్రీ రమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## సప్తమోధ్యాయః.

---

1. భారద్వాజస్యకార్ష్ణే
రాచార్యరమణస్యచ।
అధ్యాయేకథ్యతేశ్రేష్ఠ
స్సంవాదఇహసప్తమే॥

ఏడవ అధ్యాయము.

తా॥ భరద్వాజగోత్రోద్భవుఁడగు కార్ష్ణియొక్కయు యాచార్యుఁడగు రమణునియొక్కయు సంవాద మీసప్తమాధ్యాయమునఁ జెప్పుచున్నాము.

కార్ష్ణిరువాచ.

2. రూపమాత్మవిచారస్య
కిన్నుకింవాప్రయోజనం।
లభ్యాదాత్మవిచారేణ
ఫలంభూయోన్యతోస్తివా॥

శాస్త్రివాక్యము.

॥తా॥ ఆత్మవిచారముయొక్క రూపమేలాటిది? దీని ప్రయోజనమేమి? ఆత్మవిచారముచేఁ గలుగు ఫలముకంటె నధిక ఫలము మరియొకదానిచేఁ గలుగుచున్నదా?

భగవానువాచ.

3. సర్వాసామపివృత్తీనాం
సమష్టిర్వ్యాసమీరితా।
అహంవృత్తేరముష్యాస్తు
జన్మస్థానంవిమృశ్యతాం॥

భగవంతుని వాక్యము.

॥తా॥ దేనిని సకలములగు వృత్తులయొక్క చేరిక యని చెప్పుదున్నారో ఈ "నేనను" వృత్తియొక్క పుట్టిన తావును విమర్శించవలయును.

4. ఏషఆత్మవిచారస్స్యాత్
నశాస్త్రపరిశీలనం।
అహంకారోవిలీనస్స్యాత్
మూలస్థానగవేషణే॥

॥తా॥ ఇటుల విచారించుటయే ఆత్మవిచారము. శాస్త్రపరిశీలనమాత్రమాత్మవిచారముకాదు. వృత్తియొక్క జన్మస్థానము వెదకి కన్గొనిన యహంకారమడఁగును.

5. ఆత్మాభాసస్త్వహంకార
స్స్వయదాసంప్రలీయతే।

ఆత్మానత్తోఽభితఃపూర్ణః
కేవలఃపరిశిష్యతే॥

॥తా॥ ఆత్మాభాసమగు యహంకారము యెప్పుడు యాత్మయందడగునో యప్పుడు సత్యస్వరూపమగు యాత్మ యొక్కటియె అంతట నిండినదై మిగులును.

6. సర్వక్లేశనివృత్తిస్స్యాత్
ఫలమాత్మవిచారతః।
ఫలానామవధిస్సోయ
మస్తినేతోఽధికంఫలం॥

॥తా॥ ఆత్మవిచారముచేనగు ప్రయోజనము సర్వ కష్టములు తనకంటి తుంటుటయే. ఇంతకంటె నతిశయించిన ఫలములేదు.

7. అద్భుతాస్సిద్ధయస్సాధ్యాః
ఉపాయాంతరతశ్చయాః।
తాః ప్రాప్తోఽపిభవత్యంతే
విచారేణైవనిర్వృతః॥

॥తా॥ ఇతరోపాయములచే సాధింపదగిన సిద్ధులన్నియుం బొందియు యాత్మవిచారముచేతనే కడపట ముక్తిని చెందుచున్నారు.

కార్ష్ణిరువాచ.

8. ఏతస్యాత్మవిచారస్య
ప్రాహుఃకమధికారిణం।
అధికారస్యసంపత్తిః॥
కింజ్ఞాతుంశక్యతేస్వయం॥

శార్ష్ణియొక్క వాక్యము.

॥తా॥ ఈ యాత్మవిచారమునకెవనిని యధికారియని చెప్పుచున్నారు? కాఁగ అధికారసంపదను దెలిసికొనుటకు సాధ్యముగుదా?

భగవానువాచ.

9. ఉపాసనాదిభిశ్శుద్ధం
ప్రాగ్జన్మసుకృతేనవా।
దృష్టదోషంమనోయస్య
శరీరేవిషయేషుచ॥

భగవంతునివాక్యము.

॥తా॥ ఉపాసనమున్నగువానిచేనైన లేక పూర్వజన్మ సుకృతముచేనైనను బరిశుద్ధమగు యెవనియొక్క మనస్సు శరీరమందలి ఇంద్రియ విషయములందలి దోషములఁ గన్గొనుచున్నదో,

10. మనసాచరతోయస్య
విషయేష్వరుచిర్భృశం।
దేహేచానిత్యతాబుద్ధి
స్తంప్రాహురధికారిణం॥

॥తా॥ మనస్సుచే చరింపుచున్న యెవనికి మిగుల విషయములయందభిలాష లేమియు, దేహమునందశాశ్వతబుద్ధియుఁ గలుగుచున్నదో వానినధికారిగఁ జెప్పుచున్నారు.

11. దేహేనశ్వరతాబుద్ధే
వైరాగ్యాద్విషయేషుచ।

ఏతాభ్యామేవలింగాభ్యాం
జ్ఞేయాస్వస్యాధికారితా॥

॥తా॥ దేహము శరీరమను బుద్ధిచే, విషయములయందలి వైరాగ్యముచే, ఈ రెండు గుర్తులచేతను యాత్మవిచారమునకు "అధికారి"యని తెలుసుకొనవలయును.

శారీరిరువాచ.

12. స్నానంసంధ్యాజపోహోమః
స్వాధ్యాయోదేవపూజనం।
సంకీర్తనంతీర్థయాత్రా
యజ్ఞోదానంవ్రతానిచ॥

శారీరియొక్కవాక్యము.

॥తా॥ స్నానము, సంధ్య, జపము, హోమము, వేదాధ్యయనము, దేవతలను బూజించుటయు, నామకీర్తనము, యజ్ఞము, తీర్థయాత్రయు, దానము, వ్రతములు

13. విచారేసాధికారస్య
వైరాగ్యాచ్చవివేకతః।
కింవాప్రయోజనాయస్యు
రుతకాలవిధూతయే॥

॥తా॥ పైఁజెప్పినవి వైరాగ్యముచే వివేకముచేతను యాత్మవిచారమున యధికారియగు వానికి ప్రయోజనములగునా లేక కాలమును గడుపునవి యగునా?

భగవానువాచ.

14. ఆరంభిణాంక్షీయమాణ
రాగాణామధికారిణాం।
కర్మాణ్యేతానిసర్వాణి
భూయస్యైచిత్తశుద్ధయే॥

భగవంతునివాక్యము.

॥తా॥ ఆత్మవిచారమున కారంభించిన వారలై వైరాగ్యముగలవారికి కర్మలన్నియు అధికమైన చిత్తశుద్ధి గలుగఁజేయును.

15. యత్కర్మసుకృతంప్రోక్తం
మనోవాక్కాయసంభవం।
తత్తుకర్మాంతరంహంతి
మనోవాక్కాయసంభవం॥

॥తా॥ మనోవాక్కాయములచే గలిగిన సుకృతము మనస్సు వాక్కు శరీరములచే నొనర్పబడు దుష్కృతమును యడ్డగింపుచున్నది.

16. అత్యంతశుద్ధమనసాం
పక్వానామధికారిణాం।
ఇదంలోకోపకారాయ
కర్మజాలంభవిష్యతి॥

॥తా॥ మిగుల పరిశుద్ధ మానసము గలవారై పరిపాకముఁ జెందినవారై యాత్మవిచారమున కధికారులగు వారొనర్చిన ఈ కర్మలయొక్క సమూహము లోకోపకారమునకుపయోగపడును.

17. పరేషాముపదేశాయ
క్షేమాయచమనీషిణః।
పక్వాశ్చకర్మకుర్వంతి
భయాన్నాదేశశాస్త్రతః॥

॥తా॥ వేత్తలు యితరులకు యుపదేశించుటకొరకును, వారియొక్క మేలునకును పరిపాకమును జెందినవారై కర్మలొనర్చుచున్నారు, గాని విధి శాస్త్ర భయముచే యాచరించు వారుగారు.

18. విచారప్రతికూలాని
నపుణ్యానినరర్షభ।
క్రియమాణాన్యసంగేన
భేదబుద్ధ్యపమర్దినా॥

॥తా॥ భేదబుద్ధిలేని సంగరహితునిచే జేయబడు కర్మలు ఆత్మవిచార ప్రతికూలములు కావు.

19. నచాకృతానిపాపాయ
పక్వస్యాత్మవిమర్శినః।
స్వవిమర్శోమహత్పుణ్యం
పావనానాంహిపావనం॥

॥తా॥ కర్మలనాచరించకపోయినను పరిపాకముజెందిన వారికి పాపము గలుగదు. ఆత్మవిమర్శయె గొప్ప పుణ్యము. అదియె పావన కార్యములలోనెల్ల మిగుల పావనమైనది.

20. దృశ్యతేద్వివిధానిష్ఠా
పక్వానామధికారిణాం।
త్యాగఏకాంతయోగాయ
పరార్థంచక్రియాదరః॥

తా॥ పరిపాకముఁ జెందిన యధికారులయొక్క నిలకడ రెండు విధములుగ నగుపడుచున్నది. కర్మను విడుచుట ఏకాంత యోగమునకును, కర్మయందలి యాదరము ఇతరుల నిమిత్తమునకును యని తెలిసికొనవలయును.

కార్ష్ణిరువాచ.

21. నిర్వాణాయాస్తిచేదన్యో
మార్గఆత్మవిచారతః।
ఏకోవావివిధస్తంమే
భగవాన్వక్తుమర్హతి॥

కార్ష్ణియొక్క వాక్యము.

తా॥ ఆత్మవిచారము కాక మోక్షమునుఁ బొందుటకు మరి యేదయినను మార్గమున్నదా? అది యొకటియా? అనేక విధములా? చెప్పవలయును.

భగవానువాచ.

22. ఏకఃప్రాప్తుంప్రయతతే
పరఃప్రాప్తారమృచ్ఛతి।
చిరాయప్రథమోగచ్ఛ
త్ప్రాప్నోత్యాత్మానమంతతః॥

## భగవంతునివాక్యము.

॥తా॥ ఒకఁడాత్మను బొందుటకు బ్రయత్నించుచున్నాఁడు. మఱియొకఁడు బొందువాఁడెవఁడని కనిపెట్టుచున్నాఁడు. మొదటివాఁడు చాలా కాలము పోయి పోయి కడపట యాత్మనే చెందుచున్నాఁడు.

23. ఏకస్యధ్యానతశ్చిత్త
మేకాకృతిభవిష్యతి।
ఏకాకృతిత్వంచిత్తస్య
స్వరూపస్థితియేభవేత్॥

॥తా॥ ఒక వస్తువుయొక్క ధ్యానమువలన చిత్తమేకాకారము గలదగును. చిత్తమేకాకారము గలదైనయెడల యాత్మరూపమున నిలకడఁ జెందును.

24. అనిచ్ఛయాప్యతోధ్యాయ
న్విందత్యాత్మనిసంస్థితిం।
విచారకస్తువిజ్ఞాయ
భవేదాత్మనిసంస్థితః॥

॥తా॥ ఇందువలన యాత్మరూపమును గన్గొనవలెనని కోరక ధ్యానించుచున్న వాఁడును యాత్మయందలి నిలకడఁ జెందుచున్నాఁడు. ఆత్మను గురించి విచారించు వాఁడు యాత్మరూపముఁ దెలిసికొని యాత్మయందు లీనమగుచున్నాఁడు.

25. ధ్యాయతోదేవతాంమంత్ర
మన్వద్వాలక్ష్యముత్తమం।
ధ్యేయమాత్మమహాజ్యోతి
ష్యంతతోలీనతాంవ్రజేత్॥

॥తా॥ దేవతను మంత్రమును ధ్యానింపదగిన యుత్తమమగు మఱియొక లక్ష్యమును గాని ధ్యానించుచున్నవాని ధ్యేయవస్తువు గడపట యాత్మయను గొప్ప వెలుగునందు లీనమగుచున్నది.

26. గతిరేవం ద్వయోరేకా
ధ్యాతుశ్చాత్మవిమర్శినః।
ధ్యాయన్నేకః ప్రశాంతస్స్యాత్
అన్యో విజ్ఞాయ శామ్యతి॥

॥తా॥ ఒకడు ధ్యానించుచున్నవాడై శాంతుడగును. మఱియొకడు దెలిసికొని నెమ్మదిఁ జెందుచున్నాడు. ఇవ్విధముగ నాత్మను విమర్శించువానికిని, ధ్యానము సేయు వానికిని గతి యొక్కటియే.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
సప్తమోఽధ్యాయః

ఇట్టుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుండును
వాసిష్ఠుండునగు గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున ఏడవ అధ్యాయము.

0

శ్రీ రమణాయనమః

---

# శ్రీ ర మ ణ గీ తా.

---

## అష్టమోధ్యాయః.

---

1. కార్ష్ణేరేవాపరం ప్రశ్నం
నిశమ్య భగవాన్మునిః।
చాతురాశ్రమ్యసంబద్ధ
మధికారం వ్యరూపయత్॥

ఎనిమిదవ యధ్యాయము.

॥తా॥ కార్ష్ణియొక్కయీ మఱియొక ప్రశ్న నాలకించి నాలుగు ఆశ్రమములకు సంబంధించు యధికారమును రమణభగవంతుడు నిరూపించెను.

2. బ్రహ్మచారీగృహీవాపి
వానప్రస్థోథవాయతిః।
నారీవావృషలోవాపి
పక్వోబ్రహ్మవిచారయేత్॥

॥తా॥ బ్రహ్మచారియు గృహస్థుడును వానప్రస్థుడును లేక యతియును స్త్రీయైనను శూద్రుడైనను పరిపాకము కలిగిన యెవరైనను బ్రహ్మస్వరూపమును విచారించవచ్చును.

3. సోపానవత్పరంప్రాప్తుం
భవితవ్యత్వాచ్ఛ్రమక్రమః।
అత్యంతపక్వచిత్తస్య
క్రమాపేక్షానవిద్యతే॥

॥తా॥ ఆశ్రమములయొక్క వరుస సోపానములవలె పరస్వరూపమును (అనగా ఆత్మస్వరూపమును) బొందుటకు ఆధారమగుచున్నది. మిగుల పరిపక్వ మగు చిత్తము గలవారికి ఆశ్రమక్రమము ననుసరించుట యనవసరము.

4. గతయేలోకకార్యాణా
మాదిశంత్యాశ్రమక్రమం।
ఆశ్రమత్రయధర్మాణాం
నజ్ఞానప్రతికూలతా॥

॥తా॥ లోకమునం జేయుదగిన పనులకాశ్రమముల వరుస యాధారమగు చున్నది. బ్రహ్మచర్య, గృహస్థ వానప్రస్థములను మూడు యాశ్రమముల ధర్మములు యాత్మ జ్ఞానము కనుకూలించునవియేగాని ప్రతికూలములుకావు.

5. సన్యాసోనిర్మలంజ్ఞానం
నకాషాయోనముండనం।
ప్రతిబంధకబాహుళ్య
వారణాయాశ్రమోమతః॥

॥తా॥ పరిశుద్ధ జ్ఞానమే సన్యాసముగాని కాషాయవస్త్రములు ధరించుట యు ముండనమును సన్యాసము కాదు. కొన్ని ప్రతిబంధకములను నివారించుకొను నిమిత్తము ఆశ్రమస్వీకారమేర్పడినది.

6. బ్రహ్మచర్యాశ్రమేయస్య
శక్తిరుజ్జృంభతే వ్రతైః।
విద్యయాజ్ఞానవృద్ధ్యాచ
సపశ్చాత్ప్రజ్వలిష్యతి॥

॥తా॥ బ్రహ్మచర్యాశ్రమమున నెవనికి వ్రతములచే విద్యచే జ్ఞానాభివృద్ధిచే శక్తి యతిశయించుచున్నదో వాడు వెనుకటి యాశ్రమములలో ప్రకాశింపగలడు.

7. బ్రహ్మచర్యేణ [illegible]
గృహీ తే[illegible]।
స[illegible]
గృహస్థాశ్రమ[illegible]॥

॥తా॥ పరిశుద్ధమగు బ్రహ్మచర్యముచే గృహస్థాశ్రమమున నిర్మలుడగును. గృహస్థాశ్రమము ముఖ్యముగ లోకోపకారమున కాధారమగుచున్నది.

8. సర్వధావీతసంగస్య
గృహస్థస్యాపి దేహినః।
పరంప్రస్ఫురతిజ్యోతి
స్తత్రనైవాస్తి సంశయః॥

॥తా॥ [తామరాకులో నీరు యంటక యుండునట్టుల,] సంసారమున సుఖదుఃఖముల నంటక యున్నవాడగు గృహస్థుడైన పురుషునికిన్ని యాత్మప్రకాశము మిగుల ప్రకాశించుచున్నది. అందు సంశయములేదు.

9. తపస్స్వాశ్రమః ప్రోక్త
స్తృతీయః పండితోత్తమైః।

అభార్యోవానభార్యోవా
తృతీయాశ్రమభాగ్భవేత్॥

॥తా॥ మూడవదగు వానప్రస్థాశ్రమము తపస్సున కాధారమని పెద్దలు చెప్పుచున్నారు. భార్యతో గూడనివాడై లేక భార్యతో గూడినవాడై మూడవ యాశ్రమమునఁ జేరవచ్చును.

10. తపసాదగ్ధపాపస్య
పక్వచిత్తస్యయోగినః।
చతుర్థఆశ్రమః కాలే
స్వయమేవభవిష్యతి॥

॥తా॥ తపస్సుచే పాపములఁ బోగొట్టికొనిన వాఁడును పరిపక్వమైన చిత్తము గలవాఁడును అగు యోగికి నాలుగవ యాశ్రమము (సన్యాసము) తనంతనే కాలములో గలుగుచున్నది.

11. ఏషప్రాగుక్త ఏవార్థే
త్వష్టమేద్వాదశేపునః।
ఉపదేశోభగవత
స్సప్తమాష్టమయోరభూత్ ॥

॥తా॥ ఈ సప్తమాష్టమాధ్యాయముల యుపదేశము. 1917 అగష్టు నం రెండవ తేదీని జరిగెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో

వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
అష్టమోऽధ్యాయః

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుడును
వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయఁబడిన
గ్రంథమున నెనిమిదియగు అధ్యాయము

# 0

## శ్రీ రమణాయనమః

---

## శ్రీ రమణ గీతా

---

### నవమోఽధ్యాయః

---

1. చతుర్దశేష్టమేరాత్రౌ
మహర్షింపృష్టవానహం।
గ్రంథిభేదంసముద్దిశ్య
విదుషాంయత్రసంశయః॥

తొమ్మిదవ అధ్యాయము.

॥తా॥ ఆగష్టు పదునాల్గవతేది రాత్రి సర్వవిద్వాంసులకు సందేహాస్పదమగు గ్రంథిభేదమును గురించి నేనడిగితిని.

2. తమాకర్ణ్యమమప్రశ్నం
రమణోభగవానృషిః।
ధ్యాత్వాదివ్యేనభావేన
కించిదాహమహామనాః॥

‘‘మహాః’’ అనుపాఠాంతరము.

॥తా॥ గొప్ప మనస్సుగల భగవంతుడగు రమణఋషి ఆనాప్రశ్నను విని కొంచెము కాలము దివ్య భావముచే ధ్యానించి పలికెను.

3. శరీరస్యాత్మనశ్చాపి
సంబంధోగ్రంథిరుచ్యతే।
సంబంధేనైవశారీరం
భవతిజ్ఞానమాత్మనః॥

॥తా॥ శరీరముయొక్క యాత్మయొక్కయున్న సంబంధము గ్రంథి (ముడి) యని చెప్పబడుచున్నది. ఆత్మయొక్క సంబంధముచేతనే శరీరసంబంధియగు జ్ఞానము గలుగుచున్నది.

4. శరీరంజడమేవస్యా
దాత్మాచైతన్యమిష్యతే।
ఉభయోరపిసంబంధో
విజ్ఞానేనానుమీయతే॥

“ మేతత్స్యా” ఇతి పాఠాంతరం.

॥తా॥ శరీరము జడస్వరూపముగ నుండును. ఆత్మ చైతన్యముగ నుండును. జ్ఞానముచే రెంటియొక్క సంబంధమూహింపబడుచున్నది.

5. చైతన్యచ్ఛాయయాశ్లిష్టం
శరీరంతాతిచేష్టతే।
నిద్రాజాగ్రహాభావా
దూహ్యతేస్థానమాత్మనః॥

॥తా॥ ఓ తండ్రీ! ఆత్మయొక్క ఛాయచే నావరింపబడినదై శరీరము కదలుచున్నది. నిద్రయున్నగు వాటియందు యాత్మ శరీరమును గ్రహించనందువలన యాత్మకు స్థానము మూహింపబడుచున్నది.

6. సూక్ష్మాణాంవిద్యుదాదీనాం
స్థూలేతంత్రాదికేయథా।
తథా కళేబరేనాడ్యాం
చైతన్యజ్యోతిషోగతిః॥

॥తా॥ సూక్ష్మములగు మెఱుపు మున్నగు వానియొక్క శక్తి (సాక్రాంత శక్తి) స్థూలములగు తంతి మున్నగు వాటియందువలె చైతన్యప్రకాశముయొక్క గతి శరీరములోని నాడిలో నగుచున్నది.

7. స్థలమేకముపాశ్రిత్య
చైతన్యజ్యోతిరుజ్జ్వలం।
సర్వంభాసయతేదేహం
భాస్కరోభువనంయథా॥

॥తా॥ సూర్యుడు లోకమునువలె చైతన్యముయొక్క వెలుగు యొక స్థలము నాశ్రయించి ప్రకాశించునదియై దేహమునంతయుఁ బ్రకాశింపఁ జేయుచున్నది.

[సూర్యునియొక్క వెలుగు పుడమి లేక యేదైన యొక వస్తువుపై బడి తిరుగ నందుండి ప్రతిఫలించినపుడే దానిం గనుచున్నారము; గాని ఆరూపంబయిన వస్తుబయలం దానిం జూచుటలేదు. అటులనే యాత్మ పాంచభౌతిక శరీరంబులం బడి యందుండి ప్రతిఫలించునపుడు దాని సులభముగ గనదగు. గనుక ఆత్మజ్ఞాన (వెలుగు) విచారి ఎల్లపుడు పంచభూతాత్మక శరీరములను తన వెలి గన్నులు చూచుచున్నను, తన లోగంటికెదుట ఆ శరీరములందు వెలుగు చైతన్యమునే, యుంచుకొనియుండ బ్రయత్నింపుచుండవలయు].

8. వ్యాప్తేనతత్ప్రకాశేన
శరీరేత్వసుభూతయః।
స్థలంతదేవహృదయం
సూరయస్సంప్రచక్షతే।

॥తా॥ ఆ యాత్మప్రకాశము శరీరమునందు వ్యాపించినందున యనుభవములు గలుగుచున్నవి. ఆ యాత్మజ్యోతి యుండు స్థలమునే విద్వాంసులు హృదయమని వక్కాణింపుచున్నారు.

9. నాడీశక్తివిలాసేన
చైతన్యాంశుగతిర్మతా।
దేహస్యశక్తయస్సర్వాః
పృథఙ్నాడీరుపాశ్రితాః॥

॥తా॥ నాడులయందలి శక్తులయొక్క విలాసముచే చైతన్య కిరణముల గతి యేర్పడుచున్నది. దేహముయొక్క శక్తులన్నియు వేఱుగ నాడుల నాశ్రయించి యున్నవి. [గనుక చైతన్యముయొక్క ప్రకాశమునకు దేహారోగ్యత యావశ్యకము].

10. చైతన్యంతు పృథఙ్నాడ్యాం
తాంసుషుమ్నాం ప్రచక్షతే।
ఆత్మనాడీంవదంత్యేకే
పరేత్వమృతనాడికాం।

॥తా॥ చైతన్యము యొక నాడియందున్నది. దానిని సుషుమ్న యని వచింపుచున్నారు. కొందరు దానిని యాత్మ నాడియని చెప్పుచున్నారు. మఱి కొందరు దానిని యమృతనాడి యనుచున్నారు.

11. సర్వందేహంప్రకాశేన
వ్యాప్తోజీవోభిమానవాన్।
మన్యతేదేహమాత్మానం
తేనభిన్నంచవిష్టపం॥

॥తా॥ ప్రకాశముచే దేహమునందంతయు వ్యాపించి జీవుడభిమానము గలవాడై, దేహమును నాత్మయనియు లోకము తనకంటె వేఱనియుం దలచు చున్నాడు.

12. అభిమానంపరిత్యజ్య
దేహేచాత్మధియంసుధీః।
విచారయేచ్చేదేకాగ్రో
నాడీనాం మథనంభవేత్ ॥

॥తా॥ బుద్ధిమంతుడభిమానము దేహమునందాత్మయను బుద్ధిని విడచి యేకాగ్రుడై యాత్మయొక్క స్థితిని విచారించినట్లయిన నాడులయొక్క మథనము కలుగును.

13. నాడీనాంమథనేనైవ
మాత్మాతాభ్యఃపృథక్కృతః।
కేవలంమమృతాంనాడీ
మాశ్రిత్యప్రజ్వలిష్యతి॥

॥తా॥ ఇవ్విధముగ నాడుల శోధించినందుచే (అనగా మథనముచే) యాత్మ యానాడులనుండి వేరుచేయబడినదై కేవలమమృతనాడి నాశ్రయించి ప్రకాశింపగలదు.

14. ఆత్మనాడ్యాంయదాభాతి
చైతన్యజ్యోతిరుజ్జ్వలం।
కేవలాయాంతదానాస్య
ఽనాత్మనస్సంప్రభాసతే॥

కేవలమాత్మ నాడియందు చైతన్యప్రకాశము ప్రకాశింపుచున్నపుడు ఏమియు గానరాదు.

15. సాన్నిధ్యాద్వాభాసమానః ।
నపృథక్ప్రతితిష్ఠతి।
జానాతిస్వస్థమాత్మానం
సదేహామివపామరః॥

"ద్భాసమానంవా" అనిపాఠము.

॥తా॥ సాన్నిధ్యబలముచే నేదియైన గ్రహింపఁబడినను వేఱుగా నిలిచియుండఁబడదు. పామరుఁడు తన దేహమును బాగుగ గుర్తెఱిఁగినట్లు జ్ఞాని యాత్మను తెలుసుకొనుచున్నాడు.

16. ఆత్మన్యవభాసతేయస్య
బహిరంతశ్చసర్వతః।
పామరస్యేవరూపాది
సభిన్నగ్రంథిరుచ్యతే॥

॥తా॥ పామరునికి రూపము మొదలగునది యెట్లు కనుపించుచుండునో యట్లే యెవనికి ఆత్మ వెలుపల లోపలఁ దోఁచుచున్నదో (అంతట ప్రకాశించుచున్నదో) వాఁడు గ్రంథులను (ముడులను) ఛేదించినవాఁడు.

17. నాడీబంధోభిమానశ్చ
ద్వయంగ్రంథిరుదీర్యతే।
నాడీబంధేనసూక్ష్మోపి
స్థూలంసర్వం ప్రపశ్యతి॥

॥తా॥ నాడీబంధము యభిమానము యని గ్రంథులు రెండు. నాడీబంధముచే స్థూలమునంతయు సూక్ష్మమగు జ్యోతిస్సు కన్పించుచున్నది.

[అనగా-దేహము, దేహమందభిమానమని ముడులు రెండు. దేహి (జీవుడు) దేహాభిమానముచే దేహమునే జూచుచున్నాడు].

18. నివృత్తంసర్వనాడీభ్యో
యద్వైకాంనాడికాంశ్రితం।
భిన్నగ్రంథితదాజ్యోతి
రాత్మభావాయకల్పతే॥

॥తా॥ అన్ని నాడులనుంచి మఱలినదై జ్యోతిస్సు యెప్పుడొక నాడినే యాశ్రయించి యున్నదో యప్పుడు గ్రంథులను భేదించుకొని యాత్మస్థితి నొందుచున్నది.

19. అగ్నితప్తమయోగోళం
దృశ్యతేగ్నిమయంయథా।
స్వవిచారాగ్నిసంతప్తం
తన్దేదంస్వమయంభవేత్॥

॥తా॥ అగ్నిలో కాలిన యినుపచిట్టమగ్ని రూపమయినటుల యాత్మవిచారమను యగ్నిచే తప్తమైన శరీరమాత్మ జ్యోతిర్మయమగును.

[ఆత్మరూపమగుటకు నాత్మవిచారమే ముఖ్యసాధనమని ఎలుగునది].

20. శరీరాజుదిషాంపూర్వ
వాసనానాంక్షయస్తదా।
కర్తృత్వమశరీరత్వా
న్నైవతస్యభవిష్యతి॥

॥తా॥ అప్పుడు శరీరము మున్నను వాని నాశ్రయించిన పూర్వ వాసనలన్నియు నశింపుచున్నవి. యాత్మ శరీరికానందున కర్తృత్వమాత్మకులేదు.

31. కర్తృత్వాభావతః కర్మ
వినాశోఽస్య సమీరితః।
తస్య వస్త్వంతరాభావా
త్సంశయానామనుద్భవః॥

॥తా॥ ఈయాత్మకు కర్తృత్వములేనందున కర్మవినాశము చెప్పబడియె. దానికి వేఱు వస్తువు లేనందున సంశయములు గలుగవు.

[గనుక, ఆత్మ (కర్మ) చేయువాడు గానందున, చేయదగిన కర్మము లేదు. కర్మ లేనందున కర్మఫలమును లేదు].

22. భవితా న పునర్బద్ధో
విభిన్నగ్రంథి రేకదా।
సా స్థితిః పరమా శక్తి
స్సా శాంతిః పరమా మతా॥

॥తా॥ ఒక సమయమున ముడులు తెంచుకొనిన వాడు మఱల బద్ధుడు గాడు. ఇదియు ఉత్తమమగు స్థితి. ఇదియె గొప్ప శక్తి. ఇదియె సర్వోత్తమమగు శాంతి.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
నవమోధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుడును
వాసిష్ఠుండునైన గణపతిచే చేయబడిన
గ్రంథమునందు తొమ్మిదియవ
యధ్యాయము.

౦

శ్రీరమణాయనమః

# శ్రీ రమణ గీతా.

## దశమోధ్యాయః.

1. యతినో యోగనాథస్య
మహర్షి రమణస్యచ।
దశమే త్రనిబధ్నీమ
స్సంవాదంసంఘహర్షదం॥

### పదియవ అధ్యాయము.

॥తా॥ యతియగు యోగనాథునియొక్కయు మహర్షియగు రమణునియొక్కయు సంఘమునకు సంతోషమును గలుగఁజేయు సంవాదమీపదియవ యధ్యాయమున పొందుపఱచుచున్నారము.

యోగనాథోవాచ.

2. సాంఘికస్యచసంఘస్య
కస్సంబంధో మహామునే।
సంఘస్య శ్రేయసేనాథ
తమేతంవక్తుమర్హసి॥

యోగనాథుని వాక్యము.

॥తా॥ ఓమహర్షి! సాంఘికునకును సంఘమునకును సంబంధమేమియున్నది? సంఘముయొక్క శ్రేయస్సుకై యీ విషయముఁ జెప్పవలయును.

భగవానువాచ.

3. జ్ఞేయశ్శరీరవత్సంఘ
స్తత్తదాచారకారిణాం।
అంగానీవాత్రవిజ్ఞేయా
స్సాంఘికాస్సాధుసత్తమ॥

భగవంతుని వాక్యము.

॥తా॥ ఆయా యాచారముల ననుసరించు వారికి సంఘము శరీరమువంటిదని తెలుసుకొనవలయును. ఓ సాధుశ్రేష్ఠ! సాంఘికులే సంఘమునకు యవయవములవంటి వారని గుర్తెఱుగవలయును.

4. అంగంయథాశరీరస్య
కరోత్యుపకృతింయతే।
తథోపకారంసంఘస్య
కుర్వన్ జయతిసాంఘికః॥

॥తా॥ శరీరమునకంగముపకృతిఁజేసినటుల సంఘమునకుపకారమొనర్చు సాంఘికుఁడు జయమునందుచున్నాడు.

5. సంఘస్యవాఙ్మనఃకాయై
రుపకారోయథాభవేత్।

స్వయంతథా చరిన్నిత్యం
స్వకీయానపి బోధయేత్ ॥

॥తా॥ ఈ ప్రపంచమునందలి తన వారినందరిని, తాను సంఘమునకుప కారముగ గలుగునటుల తిరుగుచు, మరొకరిచేత సాహాయ్యమొనర్చుటకు మేల్కొలుపవలయును.

6. అనుకూలత్వేనసంఘస్య
స్థాపయిత్వానిజంకులం।
సంఘస్యసతతంభూత్యై
కుర్యాద్భృతియుతంకులం॥

॥తా॥ తనయొక్క గుంపును సంఘమునకనుకూలముగ నేర్పాటుచి, సంఘము యొక్క సంపన్నతకై కులమును సంపద గలదానినిగ యొనర్పవలయును.

యోగనాథఉవాచ.

7. శాంతిం కేచిత్ప్రశంసంతి
శక్తిం కేచిన్మనీషిణః।
అనయోః కో గుణో జ్యాయాన్
సంఘక్షేమకృతే మునే॥

"విభో" అనిపాఠాంతరము.

యోగనాధుని వాక్యము.

॥తా॥ సంఘముయొక్క క్షేమమును జేయుటకై కొందరు శాంతి యుండవలయుననియు కొందరు విద్వాంసులు శక్తి యుండవలయుననియుఁ జెప్పుచున్నారు. ఇద్దరిలో ఏది గొప్పది.

భగవానువాచ.

8. స్వమనశ్శుద్ధయేశాంతి
శ్శక్తిస్సంఘస్యవృద్ధయే।
శక్త్యాసంఘంవిధాయోచ్చై
శ్శాంతింసంస్థాపయేత్తతః॥

భగవంతుని వాక్యము.

॥తా॥ తనయొక్క మనశ్శుద్ధికై శాంతియు సంఘముయొక్క వృద్ధికై శక్తియు, యుపయోగపడుచున్నవి. శక్తిచే సంఘమును గొప్ప దానినిగ నొనర్చి పిమ్మట శాంతిని స్థాపించవలయును.

యోగనాథఉవాచ.

9. సర్వస్యాపిచసంఘస్య
నరాణామృషికుంజర।
గంతవ్యంసముదాయేన
కింపరంధరణీతలే।

యోగనాథుని వాక్యము.

॥తా॥ ఓ ఋషిశ్రేష్ఠుడా! సంఘమునందు చేరిన మనుష్యులగుంపుచే భూమియందు పొందదగిన ఉత్తమమైన ప్రయోజనమెద్ది?

భగవానువాచ.

10. సముదాయేనసర్వస్య
సంఘస్యతనుధారిణాం।

సౌభ్రాత్రంసమభావేన
గంతవ్యంపరముచ్యతే॥

భగవంతుని వాక్యము.

॥తా॥ సంఘమునందంతయు జేరిన మనుష్యుల గుంపునకు సమభావము కలిగి సహోదరులుగ నుండుటయె యుత్తమమగు పొందదగిన ఫలమని చెప్పబడుచున్నది.

11. సౌభ్రాత్రేణ పరాశాంతి
రక్ష్యోస్యాం దేహధారిణాం।
తదేయం శోభతే సర్వా
భూమి రేకంగృహంయథా॥

॥తా॥ తమలో దాము యన్నదమ్ములుగ మెలగుటచే మానవులకెల్ల శాంతి కలుగును. అప్పుడీభూమి యంతయు యొక ఇల్లువలె ప్రకాశించును.

12. అభూత్పంచదశే ఘస్రే
సంవాదస్స్యయమష్టమే।
యోగనాథస్యయతినో
మహర్షేశ్చదయావతః॥

॥తా॥ ఎనిమిదవ మాసమున పదియైదవ వాసరమున యోగనాథ యతికిని దయగల మహర్షికి నీసంవాదము జరిగెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీరమణాంతేవాసినో

వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
దశమోధ్యాయః

ఇట్టుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుడును
వాసిష్ఠుండునైన గణపతిచే జేయబడిన
గ్రంథమున పదియవ యధ్యాయము.

0

శ్రీరమణాయనమః

# శ్రీ రమణ గీతా.

## ఏకాదశోఽధ్యాయః.

1. షోడశేదివసేరాత్రౌ
వివిక్తేమునిసత్తమం।
గురుంబ్రహ్మవిదాంశ్రేష్ఠం
నిత్యమాత్మనిసంస్థితం॥

2. ఉపగమ్యమహాభాగం
సోహంకైతవమానవం।
రమణంస్తుతవానస్మి
దుర్లభజ్ఞానలబ్ధయే॥

పదునొకండవ అధ్యాయము.

॥తా॥ పదియాఱవ దినము రాత్రియందు రహస్యస్థలమున బ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుఁడును, యెప్పుడాత్మనిష్ఠయందుండువాఁడును, ఋషిశ్రేష్ఠుఁడును, గొప్ప మహిమ గలవాఁడును వేషముచే (అనగ కపటముగ) మనుష్యుఁడుగ యవతరించిన దేవుఁడగు రమణుని గొప్ప జ్ఞానము గలుగుటకై స్తోత్రమొనర్చితిని.

3. త్వయ్యేవపరమానిష్ఠా
త్వయ్యేవవిశదామతిః।
అంభసామివవారాశి
ర్విజ్ఞానానాంత్వమాస్పదం॥

॥తా॥ నీయందే యుత్తమమగు నిలకడ నీయందే నిర్మలమగు బుద్ధి. ఉదకమునకు సముద్రము వలె విజ్ఞానమునకీవు తావు.

[జలంబుల కూటికయై సముద్రమగుచున్నది. ఉదకమును సముద్రమును విభజింపనగని యేక వస్తువేను. అటులనే సమస్త ఉత్తమ గుణంబుల సముదాయంబె రాముండు. సర్వుల హృదయమును రంజిల్లఁజేయు రాముండే ఉత్తమ గుణంబుల కూటిక].

4. త్వంతుషష్ఠదశేవర్షే
బాల్యఏవమహాయశః।
లబ్ధవానసివిజ్ఞానం
యోగినామపిదుర్లభం॥

॥తా॥ నీవు పదియేడవ వత్సరమున బాల్యమునందే యోగులకైనను పొందనలవిగాని విజ్ఞానమును పొందితివి.

5. సర్వేదృశ్యాఇమేభావాః
యస్యఛాయామయాస్తవ।
తస్యతేభగవన్నిష్ఠాం
కోనువర్ణయితుంక్షమః॥

॥తా॥ చూడదగిన ఈ సకల వస్తువులు యే నీకు నీడరూపములుగనున్నవో, ఓ భగవంతుడా! ఆ నీయొక్క నిలకడను వర్ణించుట కెవఁడు శక్తుఁడగును.

6. మజ్జతాం ఘోరసంసారే
వ్యాపృతానామితస్తతః।
దుఃఖం మహత్తితీర్షూణాం
త్వమేకా పరమాగతిః॥

॥తా॥ భయంకరమగు సంసారమున మునుగుచున్నవారై యీవలావల బడుచున్నవారై గొప్ప కష్టమును దాట నిశ్చయించు వారికి నీవొక్కడవే ముఖ్యమగు గతి.

7. పశ్యామి దేవదత్తేన
జ్ఞానేన త్వాం ముహుర్ముహుః।
బ్రహ్మణ్యానాం వరం బ్రహ్మన్
సుబ్రహ్మణ్యం నరాకృతిం॥

॥తా॥ బ్రహ్మనిష్ఠగలవారిలో శ్రేష్ఠుడగు మనుష్యాకృతి దాల్చిన సుబ్రహ్మణ్యుడవని నేను నిన్ను మాటిమాటికి దివ్యజ్ఞానముచే చూచుచున్నాను

8. నత్వం స్వామిగిరౌ నాథ
నత్వం శోణికపర్వతే।
నత్వం వేంకటశైలాగ్రే
శ్రీమాన్ ద్రావసివస్తుతః॥

॥తా॥ స్వామిమలయందును చిరుతనికొండయందును తిరుపతికొండయందును నీవిప్పుడు వసించుటలేదు అరుణాచలమునందున్నావు.

9. భూమవిద్యాంపురానాథ
నారదాయమహర్షయే।

భవాన్ శుశ్రూషమాణాయ
రహస్యముపదిష్టవాన్॥

॥తా॥ పరిచర్య యొనర్చుచున్న నారదమహర్షికి రహస్యమగు భూమవిద్యను పూర్వముపదేశించితివి కదా

10. సనత్కుమారం బ్రహ్మర్షిం
త్వామాహుర్వేదవేదినః।
ఆగమానాంతు వేత్తార
స్సుబ్రహ్మణ్యం సురర్షభం॥

॥తా॥ వేదవేత్తలు నిన్ను సనత్కుమారుడను బ్రహ్మర్షియని వచింపుచున్నారు. శాస్త్రజ్ఞులు సుబ్రహ్మణ్యుడని చెప్పుచున్నారు

11. కేవలంనామభేదోయం
వ్యక్తిభేదోనవిద్యతే।
సనత్కుమారస్స్కందశ్చ
పర్యాయోతవతత్వతః॥

॥తా॥ ఇటుల జెప్పుట పేరులలో భేదమేగాని రూపభేదము గాదు సనత్కుమారుడు స్కందుడు అను నీరెండు పర్యాయార్థక నామములు

12. పురాకుమారిలోనామ
భూత్వాబ్రాహ్మణసత్తమః।
ధర్మంవేదోదితంనాథ
త్వంసంస్థాపితవానసి॥

॥తా॥ పూర్వము కుమారిలుఁడను ప్రసిద్ధిజెందిన బ్రాహ్మణశ్రేష్ఠుఁడవుగ యుండి వేదమునందుఁ జెప్పబడిన ధర్మములను స్థాపించిన వాఁడవైతివి.

13. జైనైర్వ్యాకులితేధర్మే
భగవణ్ద్రవిడేషుచ।
భూత్వాత్వంజ్ఞానసంబంధః
భక్తింస్థాపితవానసి॥

॥తా॥ ఓ భగవంతుఁడా! ద్రవిడ దేశములయందు జైనులు వైదిక ధర్మములఁ జెరుచునపుడు నీవు జ్ఞానసంబంధమూర్తివిగ యవతరించి భక్తి మార్గమును స్థాపించితివి గదా.

14. అధునాత్వంమహాభాగ
బ్రహ్మజ్ఞానస్యగుప్తయే।
శాస్త్రజ్ఞానేనసంతృప్తైః
నిరుద్ధస్యాగతోధరాం।

॥తా॥ ఓ మహిమగలవాఁడా! ఇప్పుడు శాస్త్రజ్ఞానముచేఁ దృప్తిజెంది యనుభవజ్ఞానము లేని వారిచే చెఱుపబడిన బ్రహ్మజ్ఞానానుభవముఁ గలిపి రక్షించుటకై భూమియందవతరించితివి.

15. సందేహాబహవోనాథ
శిష్యాణాంవారితాస్త్వయా।
ఇమంచమమసందేహం
నివారయితుమర్హసి॥

॥తా॥ శిష్యులకనేక సందేహములఁ బోగొట్టితివి. ఈ నా సందేహమును కూడ బోగొట్ట నర్హుఁడగుచున్నావు.

16. జ్ఞానస్యచాపిసిద్ధీనాం
విరోధఃకింపరస్పరం।
ఉతాహోహోపిసంబంధం
వర్తతేమునికుంజర॥

॥తా॥ జ్ఞానమునకును అణిమాది సిద్ధులకును పరస్పరము విరోధమా లేక సంబంధమున్నదా?

17. మయైవంభగవాన్పృష్టః
రమణోనుతిపూర్వకం।
గభీరయాదృశావీక్ష్య
మామిదంవాక్యమబ్రవీత్॥

॥తా॥ ఇవ్విధముగ స్తోత్రపూర్వకముగ యడిగిన నన్ను గురించి గంభీరముగ జూచి భగవంతుఁడగు రమణఋషి ఈ మాట చెప్పెను.

18. సహజాంస్థితిమారూఢః
స్వభావేనదినేదినే।
తపశ్చరతిదుర్ధర్షం
నాలస్యంసహజస్థితౌ॥

॥తా॥ సహజమగు నిలకడను బొందిన వాఁడు స్వభావముగ ప్రతి దినమున యశక్యమగు తపంబొనరింపుచున్నాడు.

19. తపస్తుదేవదుర్ధర్షం
యానిష్ఠాసహజాత్మని।
తేననిత్యేనతపసా
భవేత్పూతఃక్షణేక్షణే॥

॥తా॥ ఆత్మయందలి సహజమగు నిలకడయె యలవిగాని తపంబు. ఆ యెడతెగని తపస్సుచేఁ బ్రతిక్షణమును పరిపాకము కలుగును.

20. పరిపాకేసకాలేస్యు
స్సిద్ధయస్తాతపశ్యతః।
ప్రారబ్ధంయదితాభిస్స్య
ద్వ్యాహారోజ్ఞానినోపిచ॥

॥తా॥ నిత్యాత్మదృష్టి గల వానికి తపఃపరిపాకముచే పక్వకాలమునందు సిద్ధులు కలుగును. ప్రారబ్ధమున్న యెడల జ్ఞానికూడా వాటితో విహరించును.

21. యథాప్రపంచగ్రహాణ
స్వరూపాన్నేతరన్మునేః।
సిద్ధయఃక్రియమాణాశ్చ
స్వరూపాన్నేతరత్తథా॥

॥తా॥ మననశీలునికి ప్రపంచము యాత్మరూపముకంటె వేఱుగాని యటుల దోచువిధమున, తపస్సుచే గలుగు సిద్ధులును యాత్మరూపముకంటె ఇతరములని దోచవు.

22. భవేన్నయస్యప్రారబ్ధం
శక్త్యాపూర్ణోప్యయంమునిః।
అతరంగఇవాంభోధిః
నకించిదపిచేష్టతే॥

॥తా॥ ఎవనికి ప్రారబ్ధము లేదో ఆ ముని సమగ్రమగు శక్తిగలవాఁడైనను అలలు లేని సముద్రమువలె కొంచెమైనను చలింపఁడు.

23. నాఽన్యంమృగయతేమార్గం
నిసర్గాదాత్మనిస్థితః।
పర్వాసామపిశక్తీనాం
సమష్టిస్స్వాత్మనిస్థితిః

॥తా॥ స్వభావముగ యాత్మయందు నిలకడఁ జెందిన వాఁడు వేఱగు మార్గమును వెదకఁడు. తనకాత్మయందలి నిలకడఁ గలుగుటయే సకలములగు శక్తుల యొక్క చేరిక.

24. అప్రయత్నేనతుతప
స్సహజాస్థితిరుచ్యతే।
సహజాయాంస్థితౌపాకా
చ్ఛక్తీనాముద్భవోమతః॥

॥తా॥ ప్రయత్నములేక కలిగిన తపస్సు సహజమగు నిలకడయని చెప్పబడుచున్నది. సహజమగు నిలకడయందు శక్తులుత్పత్తి జెందును.

25. పరీవృతోఽపిబహుభిః
నిత్యమాత్మనిసంస్థితః।
ఘోరంతపశ్చరత్యేవ
నతస్యైకాంతకామితా॥

॥తా। తన్నునేకులు జుట్టుకొనియున్నను సహజస్థితి గల వాఁడు దుష్కరం బగు తపంబాచరింపుచునే యున్నాఁడు. అతనికేకాంతముగ నుండవలసిన యవసరము లేదు.

46. జ్ఞానసంశక్తేరపేతంయో
మన్యతేనైవవేదసః।

సర్వశక్తేభితఃపూర్ణే
స్వస్వరూపేహిబోధవాన్ ॥

॥తా॥ ఎవఁడు జ్ఞానమును శక్తితోఁ జేరనిదని తలచుచున్నాడో వాఁడు తెలియని వాఁడు. జ్ఞాని అన్నిటియందు శక్తిఁ గలదయ్యె యంతట నిండినదైన తన వగు యాత్మస్వరూపమున నిలకడఁ జెందియున్న వాఁడు గదా.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
ఏకాదశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రియునగు
శ్రీ రమణగీతలయందు శ్రీరమణ శిష్యుఁడును
వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున పదునొకండవ అధ్యాయము.

శ్రీరమణాయనమః

# శ్రీ రమణ గీతా.

## ద్వాదశోధ్యాయః.

1. ఏకోనవింశేదివసే
భారద్వాజో మహామనాః।
కపాలీకృతిషుజ్యాయా
నపృచ్ఛత్ రమణంగురుం॥

పండ్రెండవ అధ్యాయము.

॥తా। పందొమ్మిదవ వాసరమున భరద్వాజ గోత్రమున యుద్భవించిన వాఁడును, గొప్ప మనస్సుగల వాఁడును విద్వాంసులలో శ్రేష్ఠుండగు కపాలి, రమణ గురుని ప్రశ్నించెను.

కపాల్యువాచ.

2. విషయావిషయోవృత్తి
రితీదంభగవంస్త్రికం।
జ్ఞానినాంపామరాణాంచ
లోకయాత్రాసుదృశ్యతే॥

కపాలి వాక్యము.

॥తా॥ విషయి అనగా అహంకారి, విషయమనగా రూపాదికము, వృత్తి (రెంటియొక్క సంబంధమును జేయు) వ్యాపారము, అను మూడు లోకమునందు పండిత పామరులకు సమానముగా నున్నది.

3. అథ కేన విశేషేణ
జ్ఞానీ పామరతోఽధికః।
ఇత్యయం మేఽనఘ సందేహం
నివర్తయితు మర్హసి॥

॥తా॥ ఇంక నేవిశేషముచే జ్ఞాని పామరునికంటె నధికుఁడు. ఈ సందేహముఁ బోగొట్టవలయును.

భగవానువాచ.

4. అభిన్నో విషయీ యస్య
స్వరూపాన్మనుజర్షభ।
వ్యాపారవిషయాభాతః
తస్యాభిన్నాస్వరూపతః॥

భగవంతుని వాక్యము.

॥తా॥ పురుషశ్రేష్ఠుఁడా! ఎవనికి స్వరూపముకంటె విషయియగు నహంవృత్తి వేఱుగా ననుభవింపఁబడదో అతనికి వ్యాపారవిషయములుకూడ స్వరూపముకంటె భిన్నముగా భాసింపవు.

5. విభిన్నో విషయీ యస్య
స్వరూపాదభిమానినః।

వ్యాపారవిషయాభాతః
తస్యభిన్నాస్వరూపతః॥

॥తా॥ అభిమానము గల ఎవనికి స్వరూపముకంటె విషయియగు నహంవృత్తి భిన్నముగా నుండునో వానికి వ్యాపారవిషయములు స్వరూపముకంటె భేదము నొందినటులఁ దోచుచున్నవి.

6. భేదాభాసేవిజానాతి
జ్ఞాన్యభేదంతుతాత్వికం।
భేదాభాసవశంగత్వా
పామరస్తువిభిన్యతే॥

॥తా॥ భేదముగ దోచినటులుండినను యచ్చట జ్ఞానము గల వాఁడు తత్వమునకు సంబంధించు యభేదమునే గ్రహింపుచున్నాడు. భేదముగ ప్రకాశించుటను భ్రమచే నధీనతను జెంది పామరుఁడు వేఱు జెందుచున్నాడు.

కపాల్యువాచ.

7. నాథయస్మిన్నిమేభేదా
భాసం తేత్రిపుటీమయాః।
శక్తిమద్వాస్వరూపంతత్
ఉతాహోశక్తివర్జితం॥

కపాలివాక్యము

॥తా॥ ఓ గురురాయా! ఈ భేదములెచ్చట ముప్పిరి గొనియున్నవో ఆ స్వరూపము శక్తిగలదా. లేనిదా, చెప్పుము.

భగవానువాచ.

8. వత్సయస్మిన్నిమే భేదా
భాసంతే త్రిపుటీమయాః।
సర్వశక్తంస్వరూపంత
దాహుర్వేదాంతవేదినః॥

భగవంతుని వాక్యము.

॥తా॥ ఓ బిడ్డా! ఈ భేదము లెచ్చట ముప్పిరి గొనియున్నవో యా స్వరూపమును వేదాంతవేత్తలు సర్వ శక్తులు గలదానినిగ వచింపుచున్నారు.

కపాల్యువాచ.

9. ఈశ్వరస్యతుయాశక్తి
ర్గీతా వేదాంతవేదిభిః।
అస్తివాచలనంతస్యా
మాహోస్విన్నాథనాస్తివా॥

కపాలివాక్యము.

॥తా॥ వేదాంతవేత్తలు దేనిని ఈశ్వరునియొక్క శక్తినిగ స్తుతింపుచున్నారో దానియందు చలనమున్నదా లేదా?

భగవానువాచ.

10. శక్తేస్సంచలనాచ్చేవ
లోకానాంతాతసంభవః।

చలనస్యాశ్రయోవస్తు
నసంచలతికర్హిచిత్ ॥

భగవంతుని వాక్యము.

॥తా॥ శక్తియొక్క కదలికవలన తండ్రీ! లోకములయొక్క యుత్పత్తి కలుగుచున్నది. చలనమున కాశ్రయమగు వస్తువు యొకప్పుడును కదలక యున్నది.

11. అచలస్యతుయచ్ఛక్తే
శ్చలనంలోకకారణం।
తామేవాచక్షతేమాయా
మనిర్వాచ్యాంవిపశ్చితః॥

॥తా॥ అచంచలమగు వస్తువుయొక్క సంబంధమైన శక్తియొక్క యేచలనము లోకకారణమనియెవరో దానినే చెప్పనలవిగాని మాయనుగ విద్వాంసులు చెప్పుచున్నారు.

12. చంచలత్వం [illegible]
యథార్థమివభాస[illegible]।
చలనంనరశ్రేష్ఠ
స్వరూపస్యతువస్తునః॥

॥తా॥ చలనము విషయమగు నహంకారాది నిజముగ కానివి తోచుచున్నది పురుషశ్రేష్ఠుఁడా యాత్మను చలనము నిజముగ లేదు.

13. ఈశ్వరస్యాచరశ్రేష్ఠ
భేదోద్భూతినిమిత్తకః।

మిథునంత్వేదమేకంస్యాత్
దృష్టిశ్చేదుపసంహృతా॥

॥తా॥ ఈశ్వరునికిని శక్తికిని భేదము దృష్టిచే గలిగినది. చూపును లోపలికి త్రిప్పిన ఈ దంపతులు (జంట) యొకటిగనె యుండును.

కపాల్యువాచ.

14. వ్యాపార ఈశ్వరస్యాయం
దృశ్యబ్రహ్మాండకోటికృత్ ।
నిత్యఃకింభగవాననిత్యో
భగవాన్బ్రూహిమత్ప్రతి॥

కపాలివాక్యము.

॥తా॥ చూడదగిన యనేక బ్రహ్మాండములు సృజించు ఈశ్వరుని వ్యాపారము నిత్యమా లేక అనిత్యమా భగవంతుడా! చెప్పవలెనని.

భగవానువాచ.

15. నిజయాపరయాశక్త్యా
చలన్నప్యచలఃపరః।
కేవలంమునిసంవేద్యం
రహస్యమిదముత్తమం॥

భగవంతుని వాక్యము.

॥తా॥ తనదైన యుత్తమమగు శక్తిచేఁ గదలుచున్న వాఁడైనను ప్రకృతి కంటె పరుఁడగు వాఁడు (ఆత్మ) గదలకయె యున్నాఁడు. కేవలము ఋషులచేఁ దెలియఁదగినదీయుత్తమ రహస్యము.

16. చలత్వమేవవ్యాపారః
వ్యాపారశ్శక్తిరుచ్యతే।
శక్త్యాసర్వమిదందృశ్యం
ససర్జపరమఃపుమాన్॥

॥తా॥ చలనమే వ్యాపారము. వ్యాపారమే శక్తియని చెప్పబడుచున్నది. శక్తిచే పరమపురుషుఁడు ఈ దృశ్యప్రపంచమునంతయు సృజించెను.

17. వ్యాపారస్తుప్రవృత్తిశ్చ
నివృత్తిరితిచద్విధా।
నివృత్తిస్థాయత్రసర్వ
మాత్మైవాభూదితిశ్రుతిః॥

॥తా॥ వ్యాపారమున్ను ప్రవృత్తి యనియు నివృత్తి యనియును, రెండు విధములుగ నున్నది. "యత్ర సర్వమాత్మైవాభూత్" అను శ్రుతి నివృత్తిపరమై యున్నది.

18. నానాత్వంద్వైతకాలస్థం
గమ్యతేసర్వమిత్యతః
అభూదితిపదేనాత్ర।
వ్యాపారఃకోపిగమ్యతే॥

॥తా॥ సర్వమనుటచే ద్వైత సంకేత సమయసిద్ధమగు నానాత్వము దోచుచున్నది. అభూత్ (అయె) నను పదముచే ఈ ప్రపంచమందలి వ్యాపారమొకటి తోచుచున్నది.

19. అత్మైవేతివినిర్దేశా
ద్విశేషాణాంసమంతతః।

ఆత్మన్యేవ్యాపసంహార
సజాతానాంప్రకీర్తితః॥

॥తా॥ ''ఆత్మనగనే,, యని నిర్దేశించుటవలన ఆ యాత్మయందుత్పత్తి జెందిన విశేషములకన్నిటికిని ఆ యాత్మయందే లయముఁ జెప్పబడెను.

20. వినాశక్తింనరశ్రేష్ఠ
''స్వరూపేనప్రలీయతే''।
వ్యాపారఆశ్రయశ్చేతి
ద్వినామాశక్తిరుచ్యతే॥

''స్వరూపంనప్రతీయతే'' అని పాఠాంతరము.

॥తా॥ శక్తిలేక స్వరూపము ప్రకాశింపదు. వ్యాపారము, ఆశ్రయము, అని శక్తి రెండు పేరులు గలదిగ జెప్పబడుచున్నది.

21. వ్యాపారోవిశ్వసర్గాది
కార్యముక్తంమనీషిభిః।
ఆశ్రయోద్విపదాంశ్రేష్ఠ
స్వరూపాన్నాతిరిచ్యతే॥

॥తా॥ ప్రపంచముయొక్క సృష్టి మొదలగు కార్యమును వ్యాపారమని చెప్పుచున్నారు. ఓ మనుష్యశ్రేష్ఠుఁడా! స్వరూపమే ఆశ్రయము.

22. స్వరూపమన్యసాపేక్షం
నైవసర్వాత్మకత్వతః।
శక్తింవృత్తింస్వరూపంచ
యఏవంవేదవేదసః॥

॥తా॥ సర్వస్వరూపమగుటవలన యాత్మరూప మితర వస్తువులయొక్క యపేక్షతోఁ గూడినదియు కాదు. ఈ విధముగా శక్తిని ఆశ్రయముగాను వ్యాపారముగాను గూడ నెవడు తెలుసుకొనుచున్నాడో వాడు వేత్త.

23. వృత్తేరభావేతుసతో
నానాభావోనసిధ్యతి।
సత్తాశక్త్యతిరిక్తాచే
ద్వృత్తేర్నైవసముద్భవః॥

॥తా॥ వృత్తియొక్క లేమియందు సత్తుకు నానాత్వము (అనేక విధములుగ నుండుట) సిద్ధించదు. సత్త శక్తిని యతిక్రమించినట్టియగు (వృత్తికి) వ్యాపారము నకుత్పత్తియుఁ గలుగదు.

24. యదికాలేనభవితా
జగతఃప్రళయోమహాన్।
అభేదేనస్వరూపేఽయం
వ్యాపారోఽలీనవద్భవేత్॥

॥తా॥ కాలక్రమము ననుసరించి జగమునకు గొప్ప ప్రళయము గలిగెనా వ్యాపారము ఆత్మయందు భేదములేక లయించినదివలె నుండును.

25. సర్వోఽపివ్యవహారోఽయం
నభవేచ్ఛక్తిమంతరా।
నసృష్టిర్నాపివిజ్ఞానం
యదేతత్త్రిపుటీమయం॥

॥తా॥ శక్తిని విడచి ఈ సర్వమగు వ్యవహారము నున్న గలుగదు, సృష్టియుం గలుగదు; ఏ యీ జ్ఞానము ముప్పిరిగొనియున్నదో యట్టి జ్ఞానమును గలుగదు.

26. స్వరూపమాత్రయత్వేన
వ్యాపారస్సర్గకర్మణా।
నామభ్యాముచ్యతేద్వాభ్యాం
శక్తిరేకాపరాత్పరా॥

తా॥ పరాత్పరమైన శక్తి ఆశ్రయముగానుండి స్వరూపమనియు సృష్టి చేయుచు వ్యాపారమనియు రెండు పేర్లతో వ్యవహరింపబడుచున్నది.

27. లక్షణంచలనం యేషాం
శక్తేస్తేషాంతదాశ్రయః।
యత్కించిత్పరమం వస్తు
వక్తవ్యస్స్యాన్నరర్షభ॥

తా॥ ఎవనికి శక్తియొక్క లక్షణముగా చలనము నున్నదో వారికి యాచలన శక్తికి ఆశ్రయమై యేదేని యొక పరమమగు వస్తువున్నదని, నరపురుషశ్రేష్ఠుడా! చెప్పదగినదిగ యున్నది.

28. తదేకంపరమం వస్తు
శక్తిమేకే ప్రచక్షతే।
స్వరూపంకేపివిద్వాంసో
బ్రహ్మాన్యేపురుషంపరే॥

తా॥ ఆ యుత్తమమగు నొక వస్తువును కొందరు శక్తియని చెప్పుచున్నారు కొందరాత్మస్వరూపమని వచించుచున్నారు. కొందరు విద్వాంసులు బ్రహ్మమనియు, మఱికొందరు పురుషుడనియు వచించుచున్నారు.

29. వత్ససత్యాంద్విధాగమ్యం
లక్షణేనచవస్తుతః।

లక్షణేనోచ్యతేసత్యం
వస్తుతస్త్వనుభూయతే॥

॥తా॥ ఓ తండ్రీ! లక్షణముచేతను వస్తురూపముచేతను రెండు విధములుగ సత్యము బొందదగినదిగ నున్నది. సత్యమును లక్షణముచే జెప్పుచున్నారు. వస్తురూపముగ ననుభవింపుచున్నారు.

30. తస్మాత్స్వరూపవిజ్ఞానం
వ్యాపారేణచవస్తుతః।
తాటస్థ్యేనచసాక్షాచ్చ
ద్వివిధంసంప్రచక్షతే॥

॥తా॥ అందువలన స్వరూప విజ్ఞానమును (ఆత్మరూపము కన్గొనుటను) వ్యాపారముచేతను వస్తురూపముచేతను, అనగా తటస్థభావముచే, ప్రత్యక్షభావముచే, రెండు విధములుగఁ జెప్పుచున్నారు. ఆత్మయొక్క వ్యాపారమును తటస్థభావము చేతను, ఆత్మయొక్క వస్తురూపమును ప్రత్యక్షముగను కన్గొనవలెను.

31. స్వరూపమాశ్రయంప్రాహు
ర్వ్యాపారంతాతలక్షణం।
వృత్త్యావిజ్ఞాయతన్మూల
మాశ్రయేప్రతితిష్ఠతి॥

॥తా॥ స్వరూపమును ఆశ్రయమునుగ వ్యాపారమును లక్షణమునుగ ఓ తండ్రీ! చెప్పుచున్నారు. వ్యాపారముచే దానియొక్క మూలమాశ్రయమని తెలుసుకొని ఆశ్రయమగు ఆత్మయందు నిలకడఁ జెందుచున్నారు.

32. స్వరూపంలక్షణోపేతం
లక్షణంచస్వరూపవత్।

తాదాత్మ్యేనైవసంబంధ
స్త్వనయోస్సంప్రకీర్తితః॥

॥తా॥ స్వరూపము లక్షణముతో గూడినది. లక్షణమున్ను స్వరూపము గలది. ఈ రెంటికిని తాదాత్మ్యసంబంధమున్నది.

33. తటస్థలక్షణేనైవం
వ్యాపారాఖ్యేనమారిష।
యతోలక్ష్యంస్వరూపంస్యా
న్నిత్యవ్యాపారవత్తతః॥

॥తా॥ ఓయీ! వ్యాపారమను పేరుగల తటస్థలక్షణముచే ఆత్మ నిరూపింప బడినదగుటచేత యాత్మకు వ్యాపారము నిత్యమని యొప్పకొనక తప్పదు.

34. వ్యాపారోవస్తునోనాన్య
ద్యదిపశ్యసితత్వతః।
ఇదంతుభేదవిజ్ఞానం
సర్వంకాల్పనికంమతం॥

॥తా॥ వ్యాపారము వస్తువుకంటె నితరము గాదు. తత్వముచే తెలిసి కొనిన వాఁడవైతివా ఈ భేదజ్ఞానమంతయు కల్పనచేఁ గలిగినదని తోచును.

35. శక్త్యుల్లాసాహ్వయాసేయం
సృష్టిస్స్యాదీశకల్పనా।
కల్పనేయమతీతాచే
త్స్వరూపమవశిష్యతే॥

॥తా॥ శక్తియొక్క ప్రకాశమను పేరుగల ఆ యీ సృష్టి శక్తియొక్క కార్యముగ నుండును. ఆ యీ కార్యమును దాటిన ఆత్మరూపము మిగులుచున్నది.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
ద్వాదశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుడును
వాసిష్ఠుండునైన గణపతిచే చేయబడిన
గ్రంథమున పండ్రెండవ
అధ్యాయము.

శ్రీరమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## ప్రథమోఽధ్యాయః.

---

1. అథ శ్రీమాన్మహర్షీణాం న్వయా|
వసిష్ఠాన్వయసంభూతః|
మహాదేవస్య సూనుసి
శ్రీరమణస్య జన్మని తోషః||

2. ప్రతిమానం తపః శ్రీణాం
లోకసేవావ్రతే స్థితః|
బిభ్రాణా మహతీం ప్రజ్ఞాం
బ్రహ్మవిద్భిరభిష్టుతాం||

3. దక్షేనేవింధ్యశైలస్య క్షేత్రే
స్త్రాతిన్యాత్యరుణాచలే ఒరుః|
తపస్విభీ మదయుతా
విశాలాక్ష్యయశస్వినీ||

4. ప్రశ్నద్వయేన రమణా
హ్వయం విశ్వహితం మునిం|

అభ్యగచ్ఛదదుష్టాంగీ
నిక్షిప్తేనముఖేమమ॥

## పదుమూడవ అధ్యాయము.

॥తా॥ ఆత్రేయులవంశమునకు వెన్నెలయు, వాసిష్ఠకులమునకు కోడలును ధీరుఁడగు బ్రహ్మవేత్తయయిన మహాదేవునికి తల్లియు, పతివ్రతలలో శ్రేష్ఠురాలును, లోకసేవయను వ్రతమున దీక్షగలదియు, విబుధులచే స్తుతింపబడు బ్రహ్మాదియనగా కాది (కకారాది) పంచదశీ మహావిద్యను ధరింపుచున్నదియు, వింధ్యాద్దక్షిణదేశము నందు తారిణీశక్తి మహావిద్యకు ఆదిమగురువుగ ప్రసిద్ధురాలును తపస్వినియగు నా భార్య విశాలాక్షి లోకహితుఁడగు శ్రీరమణఋషిని రెండు ప్రశ్నలను నాద్వారా యడిగించెను,

[తారావిద్య కేవల స్త్రీగురుపరంపరాసిద్ధమని సంప్రదాయము. ఈ విద్య మైథిలదేశములో మాత్రము గలదు. దానినీమె దక్షిణదేశమునకు తీసుకొనివచ్చినది].

5. ఆత్మస్థితానాంనారీణాం
మస్తిచేత్ప్రతిబంధకం।
గృహత్యాగేనహంసీత్వం
కిముస్యాత్ శాస్త్రసమ్మతం।

॥తా॥ ఆత్మయందు నిలకడఁ జెందిన స్త్రీలకు ప్రతిబంధకమున్నయెడల ఇల్లు విడచి పరమహంసినిలుగ యుండుట శాస్త్రసమ్మతమగునా?

6. జీవన్త్యాఃఏవముక్తాయాః
దేహపాతోభవేద్యది।
దహనంవాసమాధిర్వా
కార్యంయుక్తమనంతరం॥

॥తా॥ జీవన్ముక్తురాలికి దేహపతనము సంభవించిన యనంతరము దహన మొనర్చవలయునా సమాధి గావించవలయునా యుక్తమేది?

7. ప్రశ్నద్వయమిదం శ్రుత్వా
భగవాన్ ఋషిసత్తమః।
అబ్రవీచ్చన్నిర్ణయం తత్ర
సర్వశాస్త్రార్థతత్వవిత్॥

॥తా॥ ఈ రెండు ప్రశ్నలు విని సర్వ శాస్త్రార్థముల నిజముఁ దెలిసిన వాఁడును భగవంతుఁడునగు ఋషిశ్రేష్ఠుఁడు అందలి నిర్ణయముఁ దెలిపెను.

8. స్వరూపేవర్తమానానాం
పక్వానాం యోషితామపి।
నివృత్తత్వాన్నిషేధస్య
హాంసీత్వం నైవదుష్యతి॥

॥తా॥ స్త్రీలయినను పరిపాకముఁ జెందినవారై ఆత్మరూపమున నిలకడఁ జెందిన వారికి నిషేధము లేనందున హాంసినిలుగ నుండుట తప్పు గాదు.

9. ముక్తత్వస్యావిశిష్టత్వాత్
బోధస్య చ వధూరపి।
జీవన్ముక్తా నదాహ్యాస్యా
త్తద్దేహో హి సురాలయః॥

॥తా॥ ముక్తియు జ్ఞానమును స్త్రీపురుషులకు తుల్యమగుటచేత స్త్రీయైనను జీవన్ముక్తురాలిని దహింపదగదు. (ఏలనగ) ఆమె దేహమున్ను దేవాలయముగనున్నది.

10. యేదోషా దేహదహనే
పుంసో ముక్తస్య వంస్మృతాః।

ముక్తాయాస్సంతి తేనర్వే
దేహదాహేచ యోషితః॥

॥తా॥ ముక్తుఁడగు పురుషునియొక్క దేహదహనమున యెన్ని దోషము లున్నవో, ముక్తురాలగు స్త్రీయొక్క దేహమును దహనమొనర్చినను అన్ని దోషములున్నవి.

11. ఏకవింశతిశ్లోకీభూ
దయమధ్యాయ ఉదీరితః
అధికృత్య జ్ఞానవతీం
రమణోపమహర్షిణా॥

॥తా॥ ఇరువదియొకటి శ్లోకములుగల యీయధ్యాయమును వేత్తయగు రమణమహర్షి జ్ఞానవతిని గురించి ఉపన్యసించెను.

ఇతి శ్రీరమణగీతాసు [illegible]
మోక్ష [illegible]
వాసిష్ఠ [illegible]
[illegible]

ఇటుల బ్రహ్మ [illegible]
శ్రీరమణగీతలు [illegible]
వాసిష్ఠ [illegible]
[illegible]

అధ్యాయము.

0

శ్రీరమణాయనమః.

---

# శ్రీ రమణ గీతా.

---

## చతుర్దశోఽధ్యాయః.

---

1. నిశాయామేకవింశేహ్ని
భారద్వాజో విదాంవరః ।
ప్రాజ్ఞశ్శివకులోపాధి
ర్వైదర్భో వదతాంవరః ॥

„పరం" అని పాఠభేదము.

పదునాలుగవ అధ్యాయము.

॥తా॥ ఇరువదియొకటియవ దినమున రాత్రియందు వేత్తలలో శ్రేష్ఠుడును, విద్వాంసుడును, వైదర్భుడును చక్కగ మాటలాడు వాడును శివకులమను యుపాధి గలవాడును అగు భారద్వాజుడు.

2. జీవన్ముక్తిం సముద్దిశ్య
మహర్షిం పరిపృష్టవాన్ ।
అథ సర్వేషు శృణ్వత్సు
మహర్షిర్వాక్యమబ్రవీత్ ॥

॥తా॥ జీవన్ముక్తిని గురించి మహర్షిని యడిగెను. పిమ్మట యందరు వినుచుండగ మహర్షి బదులు జెప్పెను.

3. శాస్త్రీయైర్లౌకికైశ్చాపి
ప్రత్యయైరవిచాలితా।
స్వరూపేసుదృఢానిష్ఠా
జీవన్ముక్తిరుదాహృతా॥

॥తా॥ శాస్త్రసంబంధములగు లోకసంబంధములగు వాసనలచేఁ జలింపనిదియు మిగుల దృఢమగు యాత్మస్వరూపమందలి నిలకడయే జీవన్ముక్తియని చెప్పఁబడుచున్నది.

4. ముక్తిరేకవిధైవస్యాత్
ప్రజ్ఞానస్యావిశేషతః।
శరీరస్థంముక్తబంధం
జీవన్ముక్తంప్రచక్షతే॥

॥తా॥ గొప్ప జ్ఞానముఁ గలవానికి సామాన్యముగ ముక్తి యొక విధముగనే యుండును. శరీరమందున్న వాఁడైనను, బంధమునుండి తొలగిన వానిని జీవన్ముక్తునిగఁ జెప్పుచున్నారు.

5. బ్రహ్మలోకగతోముక్త
శ్శ్లాఘతేనిగమేష్వయః।
అనుభూతౌనభేదోస్తి
జీవఃన్ముక్తస్యతస్యచ॥

॥తా॥ ఎవనిని బ్రహ్మలోకముఁ జేరి ముక్తిఁ జెందినవానినిగ శాస్త్రములఁ జెప్పుచున్నవో, జీవన్ముక్తునకిని వానికిని యాత్మానుభవంబున భేదంబు లేదు.

6. ప్రాణాస్సమవలీయంతే
యస్యాత్రైవమహాత్మనః।

తస్యాప్యనుభవో విద్వ
న్నేతయోరుభయోరివ॥

॥తా॥ ఇచ్చటనే ఏ మహాత్మునియొక్క ప్రాణములు యాత్మయందు లీనములగుచున్నవో వానియొక్క ముక్త్యనుభవమును వీరిద్దరియొక్క యనుభవమువలె నున్నది.

7. సామ్యాత్స్వరూపనిష్ఠాయాః
బంధహానేశ్చ సామ్యతః।
ముక్తేరేకవిధైవస్యాత్
భేదస్తుపరబుద్ధిగః॥

॥తా॥ ఆత్మస్వరూపమందలి నిలకడ సమమగుటవలన బంధమునుండి తొలగుటయు సమానమైనదగుటవలన ముక్తి యొక విధముగలదిగనే యుండును. ఇందలి భేదము పరబుద్ధికి మాత్రము తోచునదిగా నున్నది.

8. ముక్తోభవతి జీవన్యో
మహాత్మాత్మని సంస్థితః।
ప్రాణాస్సమవలీయంతే
తస్యైవాత్ర నరర్షభ॥

॥తా॥ పురుషశ్రేష్ఠుడా! ఆత్మస్థితుడైన యేమహాత్ముడు దేహముండగానే ముక్తుడగుచున్నాడో వానికిమాత్రమీలోకముననే ప్రాణములాత్మయందు లయము నొందుచున్నది

9. జీవన్ముక్తస్యకాలేన
తపసః పరిపాకతః।

స్వర్గాభావ్రాపిసిద్ధిస్స్యాత్
రూపేసత్యపితత్రచిత్॥

॥తా॥ కాలక్రమముగ తపస్సుయొక్క పరిపాకముచే రూపమున్నను జీవన్ముక్తునికి తాకుడుయొక్క లేమియు సిద్ధించును.

10. భూయశ్చపరిపాకేన
రూపాభావ్రాపిసిద్ధిస్స్యాత్।
కేవలంచిన్మయోభూత్వా
ససిద్ధోవిహరిష్యతి॥

॥తా॥ మఱలనున్ను (పిమ్మటను) ఆత్మానుభవరూప తపఃపరిపాకముచే రూపముయొక్క లేమియును సిద్ధించుచున్నది. అట్టి సిద్ధుఁడు కేవలము జ్ఞానరూపుఁడై విహరింపగలడు.

11. శరీరసంశ్రయంసిద్ధ్యో
ర్ద్వయమేతన్నరోత్తమ।
అల్పేనాపిచకాలేన
దేవతానుగ్రహాద్భవేత్॥

॥తా॥ దేవతానుగ్రహమువలన శరీరము నాశ్రయించిన ఈ రెండు సిద్ధులు పురుషశ్రేష్ఠుఁడా అల్పకాలముననే గలుగును.

12. భేదమేతంపురస్కృత్య
తారతమ్యంననంపది।
దేహవానశరీరోవా
ముక్తఆత్మనిసుస్థితః॥

॥తా॥ ఈ భేదమున ననుసరించి ఆత్మానుభవ సంపదయందు హెచ్చు తక్కు-వలు గలుగవు. దేహము గల వాఁడైనను లేనివాఁడైనను ఆత్మయందు నిలకడఁ జెందిన వాఁడు ముక్తుఁడుగ నున్నాఁడు.

13. నాడీద్వారార్చిరాద్యేన
మార్గేణోర్ధ్వగతిర్నరః।
తత్రోత్పన్నేన బోధేన
సద్యోముక్తో భవిష్యతి॥

॥తా॥ సుషుమ్నానాడినుండి యర్చిరాది మార్గముగ యూర్ధ్వగతిగల వాఁడైన పురుషుఁడు అచ్చట గలిగిన జ్ఞానముచే యప్పుడు ముక్తిఁ జెందినవాఁడు కాగలఁడు.

14. ఉపాసకస్యసుతరాం
పక్వచిత్తస్యయోగినః।
ఈశ్వరానుగ్రహాత్ప్రోక్తా
నాడీద్వారోత్తమాగతిః॥

॥తా॥ ఉపాసకుఁడును మిగులఁ బరిపాకము నొందిన చిత్తము గల వాఁడు నైన యోగీశ్వరానుగ్రహముచే సుషుమ్నానాడీ మూలకముగ యుత్తమ గతి లభింపుచున్నది.

15. సర్వేషుకామచారోస్య
లోకేషుపరికీర్తితః।
ఇచ్ఛయానేకదేహానాం
గ్రహణంచాప్యనుగ్రహః॥

॥తా॥ వీనికి సర్వలోకములయందు ఇష్టము వచ్చినటుల సంచరించుటయు, కోరికననుసరించి దేహములను గ్రహించు శక్తియు లోకానుగ్రహశక్తి గలుగుయును.

16\. కైలాసం కేపిముక్తానాం
లోకమాహుర్మనీషిణః।
ఏకేవదంతి వైకుంఠం
పరేత్వాదిత్యమండలం॥

॥తా॥ విద్వాంసులు ముక్తులు వసించు లోకమును కైలాసమని కొందరు, వైకుంఠమని మఱికొందరు, మఱికొందరు సూర్యమండలమనియుఁ జెప్పుచున్నారు.

17\. ముక్తలోకాశ్చ తేసర్వే
విద్వన్ భూమ్యాదిలోకవత్।
చిత్రవైభవయాశక్త్యా
స్వరూపేపరికల్పితాః॥

॥తా॥ ఓయీ విద్వాంసుఁడా! భూలోకము మున్నగు లోకములవలె యీముక్తలోకములన్నియు ఆత్మయొక్క యాశ్చర్యమైనదియు చిత్రమైనదియునగు వైభవముగల శక్తిచే నాత్మరూపమునందే కల్పింపఁబడినవి.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
చతుర్దశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుఁడును
వాసిష్ఠుండునైన గణపతిచే జేయబడిన
గ్రంథమున పదునాలుగవ
అధ్యాయము.

0

శ్రీరమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## పంచదశోఽధ్యాయః.

---

1. శ్రవణంనామకింనాథ
మననంనామకింమతం।
కింవామునికులశ్రేష్ఠ
నిదిధ్యాసనముచ్యతే॥

పదునైదవ అధ్యాయము.

॥తా॥ ఓప్రభో! శ్రవణమన నేమి? మననమనిన యభిప్రాయ మేమి? మునుల గుంపులో శ్రేష్ఠుఁడా! నిదిధ్యాసనమన నేమని చెప్పబడుచున్నది.

2. ఇత్యేవంభగవాన్పృష్టో
మయాబ్రహ్మవిదాంవరః।
ద్వావింశేదివసేప్రాత
రబ్రవీచ్ఛిష్యసంసది॥

॥తా॥ ఇవ్విధముగ నేనడుగగ నాబ్రహ్మవేత్తలలో శ్రేష్ఠుఁడగు భగవంతుఁడైన రమణఋషి ఇరువదిరెండవదినమున శిష్యులయొక్క సభయందివ్విధముగఁ జెప్పెను.

3. వేదశీర్షస్థవాక్యానా
మర్థవ్యాఖ్యానపూర్వకం।
ఆచార్యాచ్ఛ్రవణం కేచి
చ్ఛ్రవణం పరిచక్షతే॥

॥తా॥ అర్థము తెల్లడియగునటుల వేదాంతవాక్యముల నాచార్యునివలన వినుటను శ్రవణమని కొందరు చెప్పిరి.

4. అపరే శ్రవణం ప్రాహు
రాచార్యాద్విదితాత్మనః।
గిరాం భాషామయీనాం చ
స్వరూపం బోధయంతి యాః॥

॥తా॥ మఱికొందరు ఆత్మరూపమును దెలుపునవియు తనుయొక్క భాషలలో జేరినవియగు మాటలను కూడ ఆత్మను దెలిసిన యాచార్యునివలన వినుటను శ్రవణమని చెప్పుచున్నారు.

5. శ్రుత్వా వేదాంతవాక్యాని
నిజవాక్యానివా గురోః।
జన్మాంతరీయపుణ్యేన
జ్ఞాత్వాప్యుభయమంతరా॥

॥తా॥ గురువువలన వేదాంతవాక్యములను, స్వంతవాక్యములనుగాని విని పూర్వజన్మ పుణ్యముచే ఉభయమువినా తెలుసుకొనిగాని,

6. అహం ప్రత్యయమూలంత్వం
శరీరాదేర్విలక్షణః।

ఇతీదం శ్రవణంచిత్తా
చ్ఛ్రవణంవస్తుతోభవేత్ ॥

॥తా॥ "నేను" అను వృత్తికి మూలమగు వాఁడవు నీవు శరీరము మున్నగు వానికంటె విలక్షణుఁడవు యను చిత్తవృత్తినుంచి గలిగిన ఈ శ్రవణమే శ్రవణమగును

7. వదంతిమననం కేచిత్
శాస్త్రార్థస్యవిచారణం।
వస్తుతోమననంతాత
స్వరూపస్యవిచారణం॥

॥తా॥ కొందరు మననమును శాస్త్రార్థమును విచారించుటయని చెప్పుచున్నారు. ఓతండ్రీ! నిజముగ ఆత్మరూపమును విచారించుటయే మననము.

8. విపర్యాసేనరహితం
సంశయేనచమానద।
కైశ్చిద్బ్రహ్మాత్మవిజ్ఞానం
నిదిధ్యాసనముచ్యతే

॥తా॥ ఓయీ గౌరవశాలీ! వైపరీత్యము లేనిదై సంశయమునుంచి తొలగినదియైనదగు బ్రహ్మమే ఆత్మస్వరూపమను విజ్ఞానమును కొందరు నిదిధ్యాసనమను చున్నారు.

9. విపర్యాసేనరహితం
సంశయేనచయద్యపి।
శాస్త్రీయమైక్యవిజ్ఞానం
కేవలంనానుభూతయే॥

॥తా॥ విపరీత భావమునుంచి తొలగినదియు సంశయము లేనిదియునైనను కేవలము శాస్త్రముచే గలిగిన జీవేశ్వరైక్యజ్ఞానము అనుభవమునకు రాదు.

10. సంశయశ్చవిపర్యాసః
నివార్యేతేఽభావపి।
అనుభూత్యైవవాసిష్ఠ
నశాస్త్రశతకైరపి॥

॥తా॥ సంశయమున్ను విపరీత భావనయున్ను రెండును ఓయీ వాసిష్ఠుఁడా అనుభవముచేత నే బోగొట్టబడుచున్నది. నూరు శాస్త్రములచేనైనను దొలగవు.

11. శాస్త్రంశ్రద్ధావతోహంతి
సంశయంచవిపర్యయం।
శ్రద్ధాయాఃకించిదూనత్వే
పునరభ్యుదయస్తయోః॥

"హన్యాత్" అనిపాఠభేదము.

॥తా॥ శ్రద్ధగలవానికి శాస్త్రము గురించి వేఱగు సంశయమును విపరీత భావనయును గలుగవు; గాని ఆ శ్రద్ధ కొంచెము తగ్గినయెడల సంశయము విపరీత భావనయు మఱల వృద్ధినొందును.

12. మూలచ్ఛేదస్తువాసిష్ఠ
స్వరూపానుభవేతయోః।
స్వరూపేసంస్థితిస్తస్మాత్
నిదిధ్యాసనముచ్యతే॥

॥తా॥ ఓయి వాసిష్ఠుఁడా! ఆత్మరూపానుభవమునందే ఆ సంశయవిపర్యాసములయొక్క వేరుకు నాశము గలుగును. అందుచే నాత్మరూపమున నిలుచుట నిదిధ్యాసనమని చెప్పఁబడుచున్నది.

13. బహిస్సంచరతస్తాత
స్వరూపేసంస్థితిం వినా।
అపరోక్షో భవేద్బోధః
న శాస్త్రశతచర్చయా॥

॥తా॥ ఆత్మస్వరూపమున నిలకడఁ జెందక వెలుపల మెలగుచున్నవానికి ఓతండ్రీ! నూరు శాస్త్రములఁ జర్చించినను ప్రత్యక్ష జ్ఞానము గలుగదు.

14. స్వరూపసంస్థితిస్స్యాచ్చేత్
సహజాకుండినర్షభ।
సాముక్తిస్సాపరానిష్ఠా
ససాక్షాత్కారఈరితః।

॥తా॥ ఓయి కుండినశ్రేష్ఠుఁడా! సహజమై ఆత్మస్వరూపమున నిలకడ గలిగినట్లాయెనా యదియె ముక్తి; అదియె నిలకడ; అదియె సాక్షాత్కారమని చెప్పఁబడుచున్నది.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
పంచదశోఽధ్యాయః

ఇట్లు బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుఁడును
వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయఁబడిన
గ్రంథమున పదునైదవ
అధ్యాయము.

0

శ్రీరమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## షోడశోధ్యాయః.

---

1. అథభక్తింసముద్దిశ్య
పృష్టఃపురుషసత్తమః।
అభాషతమహాభాగో
భగవాన్రమణోమునిః॥

పదునారవ అధ్యాయము.

॥తా॥ పిమ్మట భక్తిని యుద్దేశించి యడగబడినవాఁడై పురుషశ్రేష్ఠుఁడును గొప్ప మహిమగలవాఁడును భగవంతుడగు రమణఋషి పలికెను.

2. ఆత్మాప్రియస్సమస్తస్య
ప్రియంనేతరదాత్మనః।
అచ్ఛిన్నాతైలధారావ
త్ప్రీతిఃభక్తిరుదాహృతా॥

॥తా॥ ఆత్మ అందఱికిని యిష్టమైనది. ఆత్మకంటె ఇష్టమైనది వేఱొద్దియును లేదు. ఎడతెగనిదై తైలధారంబోలు ప్రీతియే భక్తియని చెప్పబడినది.

3. అభిన్నంస్వాత్మనఃప్రీ...
విజానాతీశ్వరంకవిః।

జానన్నప్యపరోభిన్నం
లీనఆత్మనితిష్ఠతి॥

॥తా॥ విద్వాంసుడీశ్వరుని తన యాత్మకంటె వేఱుగ యుండనివానినిగఁ బ్రీతిచేఁ దెలిసికొనుచున్నాడు. పరియొకడు భేదముఁ జెందిన వానినిగఁ దెలుసుకొనుచున్నవాఁడైనను ఈశ్వరభక్తిచే ఆత్మయందు లీనుఁడుగనున్నాడు. (తాను వేఱుగ దలచినను ఈశ్వరుఁడాత్మరూపుఁడే గదా).

4. వహంతితైలధారావ
ద్యాప్రీతిఃపరమేశ్వరే।
అనిచ్ఛతోఽపిసాబుద్ధిం
స్వరూపంనయతిధ్రువం॥

॥తా॥ ఏ ప్రీతి పరమేశ్వరునియందు తైలధారవలె ప్రవహింపుచున్నదో యా ప్రీతి కోరనివానియొక్క బుద్ధినిన్ని యాత్మరూపమును గతించి నిజముగ పొందింపుచున్నది.

5. పరిచ్ఛిన్నంయదాత్మానం
స్వల్పజ్ఞంచాపిమన్యతే।
భక్తోవిషయరూపేణ
తదాక్లేశనివృత్తయే॥

॥తా॥ భక్తుఁడాత్మను స్వల్పజ్ఞునిగాను పరిచ్ఛిన్నునిగాను ఎప్పుడు తలచుచున్నాడో అప్పుడు క్లేశముల నివృత్తికొఱకు లక్ష్యరూపముగా (ఉత్తరశ్లోకముతో నన్వయము).

6. వ్యాపకంపరమంవస్తు
భజతేదేవతాధియా॥

భజంశ్చ దేవతాబుద్ధ్యా
తదేవాంతేసమశ్నుతే॥

॥తా॥ సర్వప్రపంచమును వ్యాపించినదగు ఉత్తమ వస్తువును దేవతాబుద్ధిచే సేవింపుచున్నాడు. దేవతయను బుద్ధిచే సేవింపుచున్నవాడై కడపట ఆ యీ వస్తువునే బొందుచున్నాడు.

7. దేవతాయాంనరశ్రేష్ఠ
నామరూపప్రకల్పనాత్।
తాభ్యాంతునామరూపాభ్యాం
నామరూపేవిజేష్యతి॥

॥తా॥ ఓ పురుషశ్రేష్ఠుఁడా! దేవతకు నామరూపములను గల్పించుటవలన యా నామరూపములచేతనే ప్రాపంచిక నామరూపములను జయింపగలడు.

8. భక్త్యాతుపరిపూర్ణాయా
ములంశ్రవణమేకదా।
జ్ఞానాయపరిపూర్ణాయ
తదాభక్తిఃప్రకల్పతే॥

॥తా॥ భక్తి పరిపూర్ణమగుచుండగా వినికిడి యొకసారియే చాలును. పరిపూర్ణ జ్ఞానముకై భక్తి యిప్పుడు సాధనమగుచున్నది.

9. ధారావ్యపేతాయాభక్తి
స్సావిచ్ఛిన్నేతికీర్త్యతే।
భక్తేఃపరస్యాస్సాహేతు
ర్భవతీతివినిర్ణయః॥

॥తా॥ ఏ భక్తి ధారతెగినదో యది విచ్ఛిన్న భక్తియని చెప్పబడుచున్నది. విచ్ఛిన్న భక్తి పూర్ణభక్తికి కారణమగును.

10. కామాయభక్తింకుర్వాణః
కామంప్రాప్యాప్యనిర్వృతః।
శాశ్వతాయసుఖాయాంతే
భజతేపునరీశ్వరం॥

॥తా॥ కోరికకై భక్తినభ్యసించిన వాఁడై కోరికను బొందియు తృప్తిబొందని వాఁడై కడపట శాశ్వత సుఖమునొందుటకు మరల నీశ్వరుని సేవింపుచున్నాడు.

11. భక్తిఃకామసమేతాపి
కామాప్తౌనివర్తతే।
శ్రద్ధావృద్ధావరేపుంసి
భూయఏవాభివర్ధతే॥

॥తా॥ భక్తి కోరికలతో గూడినదైనను కోరికలు సిద్ధించినవెనుక మరలదు. పరమపురుషునియందు వృద్ధిఁజెందిన శ్రద్ధ యప్పుడు మరల వృద్ధిఁజెందును.

12. వర్ధమానాచసాభక్తిః
కాలేపూర్ణాభవిష్యతి।
పూర్ణయాపరయాభక్త్యా
జ్ఞానేనేవభవంతరేత్ ॥

॥తా॥ ఆ భక్తి వృద్ధిఁజెందుచున్నదై సమయమున నిండినదిగఁ గాఁగలదు నిండినదగు ఉత్తమమైన భక్తిచేత జ్ఞానముచేతవలె సంసారమును పురుషుఁడు దాటును.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
షోడశోఽధ్యాయః.

ఇటుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుడును
వాసిష్ఠుండునైన గణపతిచే జేయబడిన
గ్రంథమున పదునారవ
అధ్యాయము.

శ్రీరమణాయనమః

# శ్రీ రమణ గీతా.

## సప్తదశోఽధ్యాయః.

1. పంచవింశేతుదివసే
వైదర్భోవినయాంవరః।
ప్రశ్రయావనతోభూత్వా
మునింభూయోఽపిపృష్టవాన్ ॥

పదునేడవ అధ్యాయము.

॥తా॥ ఇరువదియైదవ దినమున విద్వచ్ఛ్రేష్ఠుఁడగు వైదర్భుఁడు అడకువచే వంగినవాఁడై మునిని తిరుగ ప్రశ్నించెను.

వైదర్భ ఉవాచ.

2. క్రమేణాయాతికింజ్ఞానం
కించిత్కించిచ్ఛనైర్దినే।
ఏకస్మిన్నేవకాలేకిం
పూర్ణమాభాతిభానువత్ ॥

వైదర్భుని వాక్యము.

॥తా॥ ప్రతిదినమున కొంచెము కొంచెము క్రమముగ జ్ఞానము గలుగుచున్నదా, లేక యొకే సమయమున నిండినదై సూర్యునివలె వెలుగుచున్నదా?

భగవానువాచ.

3. క్రమేణాయాతి జ్ఞానం
కించిత్కించిద్దినేదినే।
అభ్యాసపరిపాకేన
భాసతే పూర్ణమేకదా॥

భగవంతుని వాక్యము.

॥తా॥ ప్రతిదినమున క్రమముగ జ్ఞానము కొంచెము కొంచెముగఁ గలుగదు. అది అభ్యాసముయొక్క పరిపాకముచే పూర్ణమై యొకప్పుడే ప్రకాశింపుచున్నది.

వైదర్భ ఉవాచ.

4. అభ్యాసకాలే భగవన్
వృత్తిరంతర్బహిస్తథా।
యాతాయాతం ప్రకుర్వాణా
యాతే కిం జ్ఞానముచ్యతే॥

వైదర్భుని వాక్యము.

॥తా॥ ఓ భగవంతుఁడా! వ్యాపారము (ఆత్మవృత్తి) యభ్యాసకాలమున లోపలికి బయటికి బోవుచు వచ్చుచున్నది. ఈ యాతాయాతమునందు లోపటికి పోవుట జ్ఞానమని చెప్పబడునా?

భగవానువాచ.

5. అంతర్యాతామతిర్విద్వన్
బహిరాయాతి చేత్పునః।

అభ్యాసమేవతామాహుః
జ్ఞానంహ్యనుభవోచ్యతే॥

భగవంతుని వాక్యము.

॥తా॥ ఓ విద్వాంసుఁడా లోపల ప్రవేశించిన బుద్ధి వఱల వెలుపల వచ్చుచున్నదాయెనా దానినభ్యాసమునఁగనే జెప్పుదురు. జాణని యనుభవమే జ్ఞానముగఁ జెప్పబడుచున్నది.

వైదర్భ ఉవాచ.

6. జ్ఞానస్యమునిశార్దూల
భూమికాఃకాశ్చిదీరితాః।
శాస్త్రేషువిదుషాంశ్రేష్ఠైః
కథంతాసాంసమన్వయః॥

వైదర్భుని వాక్యము.

॥తా॥ ఓ మునిశ్రేష్ఠుఁడా! విద్వచ్ఛ్రేష్ఠులు శాస్త్రములయందు జ్ఞానమునకుఁ గొన్ని తారతమ్యములను జెప్పిరి. వానియొక్క చేరిక (సమన్వయము) ఎటుల?

భగవానువాచ.

7. శాస్త్రోక్తాభూమికాస్సర్వాః
భవంతిపరబుద్ధిగాః।
ముక్తిభేదాఇవప్రాజ్ఞ
జ్ఞానమేకంప్రజానతాం॥

భగవంతుని వాక్యము.

॥తా॥ ముక్తిభేదములవలెనే శాస్త్రమునందు జెప్పిన జ్ఞానముయొక్క తారతమ్యములు పరబుద్ధికిమాత్రము గోచరించును. వస్తుతః జ్ఞానుల జ్ఞానమొక్కటియే.

8. చర్యాం దేహేంద్రియాదీనాం
వీక్ష్యారబ్ధానుసారిణీం।
కల్పయంతిప రేభూమి
స్తారతమ్యం నవస్తుతః॥

॥తా॥ ప్రారబ్ధముననుసరించినది అయిన దేహము ఇంద్రియము మున్నగు వానియొక్క నడవడిని జూచి, ఇతరులు జ్ఞానమునకు భేదములను ఏర్పఱచుచున్నారు. వస్తురూపమున నిజముగ జ్ఞానమునకు హెచ్చు తక్కువ లేదు.

వైదర్భ ఉవాచ.

9. ప్రజ్ఞానమేకదాసిద్ధం
సర్వాజ్ఞాననిబర్హణం।
తిరోధత్తేకిమజ్ఞానా
త్సంగాదంకురితాత్మనః।

వైదర్భుని వాక్యము.

॥తా॥ సకలములయగు జ్ఞానములఁ బోగొట్టునదియైన గొప్ప జ్ఞానము ఒకప్పుడు కలిగినదై సంగముచేఁ గలిగిన యజ్ఞానముచే మఱుగుపడుచున్నదా?

భగవానువాచ.

10. అజ్ఞానస్యప్రతిద్వంద్వి
నపరాభూయతేపునః।
ప్రజ్ఞానమేకదాసిద్ధం
భరద్వాజకులోద్భవ॥

భగవంతుని వాక్యము.

॥శ్లో॥ ఓ భారద్వాజుఁడా! అజ్ఞానమును యణఁగఁద్రొక్కినదై యొకప్పుడు గలిగిన జ్ఞానము మఱలఁ దిరస్కరింపఁబడదు. (అనగా తొలగదు).

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే రమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
సప్తదశోఽధ్యాయః.

ఇట్టుల బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుఁడును
వాసిష్ఠుండునైన గణపతిచేఁ జేయబడిన
గ్రంథమున పదునేడవ
అధ్యాయము.

ఓం

శ్రీరమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

## అష్టాదశోధ్యాయః.

---

1. వరపరాశరగోత్రసముద్భవం
వసుమతీసురసంఘయశస్కరం।
విమలసుందరపండితనందనం
కమలపత్రవిశాలవిలోచనం॥

పదునెనిమిదవ అధ్యాయము.

తా॥ శ్రేష్ఠమగు పరాశరగోత్రమందుద్భవించిన వాఁడును, బ్రాహ్మణ సంఘమునకు కీర్తి దెచ్చినవాఁడును, నిర్మలుఁడైన సుందరపండితుని కొమారుఁడును, తామరరేకులవలె విశాలములగు కన్నులుగలవాఁడును;

2. అరుణశైలగతాశ్రమవాసినం
పరమహంసమనంజనమచ్యుతం।
కరుణయాదధతంవ్యవహారితాం
సతతమాత్మనిసంస్థితమక్షరే॥

తా॥ అరుణశైలమందలి యాశ్రమమున వసించువాఁడును, పరమహంసుఁడును, లేపములేని వాఁడును, నిష్ఠనుండి జారనివాఁడును, దయచే మౌనము వదలి మాటలాడువాఁడును, ఎప్పుడు నాశరహితమగు యాత్మయందు నిలకడఁ జెందిన వాఁడును;

3. అఖిలసంశయవారణభాషణం
భ్రమమదద్విరదాంకుశవీక్షణం।
అవిరతంపరసౌఖ్యధృతోద్యమం
నిజతనూవిషయేష్వలసాలసం॥

॥తా॥ సకల సంశయములం దొలఁగఁద్రోయు మాటలు గలవాఁడును, భ్రమయను మదగజమునకు అంకుశముబోలు చూపుగలవాఁడును, ఎప్పుడును ఇతరుల సుఖమునకుఁ బ్రయత్నమొనర్చువాఁడును, తనయొక్క శరీరవిషయములందు మిగుల యలసుఁడును;

4. పరిణతామ్రఫలప్రభవిగ్రహం
చలతరేంద్రియనిగ్రహసంగ్రహం।
అమృతవిఘ్నసవల్లిపరిగ్రహం
మితవచోరచితాగమసంగ్రహం।

॥తా॥ పండినమామిడిపండుయొక్క కాంతివంటి కాంతిగల శరీరముగల వాఁడును, మిగుల చరించు ఇంద్రియములను లోఁబరచుకొను శక్తిగలవాఁడును, నాశరహితమగు జ్ఞానము అను గొప్పదగు వల్లీనాయికను స్వీకరించినవాఁడును, మితములయిన మాటలచే శాస్త్రసంగ్రహమును గల్పించువాఁడును;

5. అమలదీప్తతరాత్మమరీచిభిః
నిజకరైరివపంకజబాంధవం।
పదజుషాంజడభావమనేహసా
పరిహరంతమనంతగుణాకరం॥

॥తా॥ నిర్మలములైన మిగుల ప్రకాశించు ఆత్మతేజస్సులచేతను తన కిరణములచేతను సూర్యునివలె పదంబుల నాశ్రయించిన వారియొక్క జడభావమును కాలక్రమముగ బోఁగొట్టుచున్నవాఁడును, యనంత గుణంబులకునికిపట్టగువాఁడును,

6. మృదుతమంవచనేఽమృతశీతలం
వికసితంవదనేసరసీరుహే।
మనసిశూన్యమహాశ్వసిసన్నిభే
హృదిలనంతమసంతఇవారుణం॥

॥తా॥ మృదువులగు మాటలు గలవాఁడును, చల్లని చూపులు గలవాఁడును, వికసించిన ముఖపద్మము గలవాఁడును పగటిచంద్రునివలె శూన్యంబగు అనగా కదలని మానసము గలవాఁడును, ఆకాశమునందు సూర్యునివలె హృదయమునందు నిష్ఠితుఁడై ప్రకాశించువాఁడును;

7. అదయమాత్మతనౌకఠినంవ్రతే
పరుషచిత్తమలంవిషయవ్రజే।
ఋషిమరోషమపేతమనోరథం
ధృతమదంఘనచిల్లహారీవశాత్॥

॥తా॥ తన శరీరమునందభిమానములేనివాఁడును, కఠినమగు నియమము గలవాఁడును, స్రక్చందనాదిభోగములందు ఆపేక్షలేని చిత్తముగలవాఁడును, కోపములేనివాఁడును, కోరికలు గోరనివాఁడును, గొప్పదగు జ్ఞానప్రవాహమునకధీనుఁడగుటచేత మైమఱచినవాఁడును;

8. విగతమోహమలోభమభావనం
శమితమత్సరముత్సవినంసదా।
భవమహోదధితారణకర్మణి
ప్రతిఫలేనవినైవసదోద్యతం॥

॥తా॥ మోహములేనివాఁడును, లోభములేనివాఁడును, తలంపులులేనివాఁడును, ఎప్పుడు సంతోషముగలవాఁడును, ప్రతిఫలములేకనే యెప్పుడును భక్తులను సంసారమను సముద్రమును తరింపజేయుటయందు ప్రయత్నించువాఁడు;

9. మాతాను మేతిసగరాజసుతోరుపీఠం
నాగానసేభజతియాహిపితామమేతి।
అంకంహరస్యసమవాప్యశిరస్యనేన
సంచుంబితస్యగిరిరంధ్రకృతోవిభూతిం॥

॥తా॥ విఘ్నేశ్వరుఁడు తల్లి నాదియని పార్వతియొక్క అంకపీఠమును చేరియుండగ, తండ్రి నావాఁడు నీవు పొమ్మని ఈశ్వరుని యంకమాశ్రయించిన వాఁడును, ఈశ్వరునిచే శిరస్సున ముద్దుబెట్టుకొనబడినవాఁడగు కుమారస్వామి యొక్క అంశభూతుఁడును.

10. వేదాదిపాకదమనోత్తరకచ్ఛపేశైః
యుక్తైర్ధరాధరసుషుప్త్యమరేశ్వరైశ్చ।
సూక్ష్మామృతాయుగమృతేనసహాప్రణత్యా
సంపన్నశబ్దపటలస్యరహస్యమర్థం॥

॥తా॥ 1. వేదాది అనగా వేదమునకాదియగు ప్రణవము ఓం

2. { పాకదమన అనగా ఇంద్రబీజ ల కారము / నకు ఉత్తరము అనగా ప్రక్కనిదగు. } వ

3. కచ్ఛపేశం అనగా కూర్మబీజమగు చ

4. { ధరాధర అనగా పర్వతబీజ ద కారము / సుషుప్తి అనగా నిద్రబీజ భ కారము / అమరేశ్వర అనగా రుద్రబీజ ఉ కారము / ఈ మూడును కలిసినదైన } ద్భు

5. { సూక్ష్మామృతా అనగా ఏ కారముతో / గూడిన, అమృతము అనగా నమృతబీజ / వ కారము (అనగా) } వే

6. ప్రణుతిః నమస్కారము .నమః

అను వీనిచే నేర్పడిన శబ్దపటలమునకు అనగా మంత్రమునకు రహస్యార్థమైనవాఁడును [“ఓం వచద్భ్వేనమః” అను స్కందమహామంత్రముచే నుపాసింపదగినవాఁడని తాత్పర్యము].

11. దండంవినైవయతినంబతదండపాణిం
దుఃఖాబ్ధితారకమరింబతతారకస్య।
త్యక్త్వాభవంభవమహోనసతంభజంతం
హంసంతథాపిగతమానసనంగరాగం॥

॥తా॥ దండము లేని యతియయ్యు దండపాణియు (ఇది ఆశ్చర్యము), దుఃఖసముద్రమునకు తారకుఁడు (దాటించువాఁడు) అయినను తారకునికి శత్రువును, (కుమారుఁడు), సంసారమును వదలి యెప్పుడును ఈశ్వరుని సేవించువాఁడును (అనగా భవమును వదలియు భవుని సేవించువాఁడును), హంసయైనను మానససరోవరమున అనురాగములేనివాఁడును, (అనగా మనస్సంబంధమగు యనురాగము లేనివాఁడును);

12. ధీరత్వసంపదిసువర్ణగిరేరనూనం
వారాన్నిధేరధికమేవగభీరతాయాం।
క్షాంతౌ జయంతమచరామఖిలస్యధాత్రీం
దాంతౌ నిదర్శనమశాంతికథాదవిష్ఠం॥

॥తా॥ ధైర్యమున మేరువుకంటె తగ్గనివాఁడును, గాంభీర్యమున సముద్రముకంటె నధికుఁడును, ఓర్పుయందు భూమిని జయించినవాఁడును, అంతరింద్రియనిగ్రహమున యుదాహరణమును శాంతిగలవాఁడును.

13. నీలారవిందసుహృదాసదృశంప్రసాదే
తుల్యంతథామహసిదోయజబాంధవేన।
బ్రాహ్మ్యంస్థితౌతుపితరంవటమూలవాసం
సంస్మారయంతమచలంతమనూదితంమే॥

॥తా॥ చల్లదనమున చంద్రుని బోలువాఁడును, ప్రకాశమున సూర్యుని బోలువాఁడును, బ్రాహ్మీస్థితియందు వటమూల వాసియగు దక్షిణామూర్తిని తలపింపఁ జేయువాఁడును, యచలుఁడును, నాకు తరువాత నుదయించినవాఁడును;

14. యస్యాధునాపిరమణీరమణీయభావా
గీర్వాణలోకపృతనాశుభవృత్తిరూపా।
సంశోభతేశిరసినాపిమనోజగంధ
స్తత్తాదృశంగృహిణమప్యధిపంయతీనాం॥

॥తా॥ ఎవనియొక్క శిరస్సున ఇప్పటికిని రమణీయవృత్తియనెడు దేవసేన (రమణి) యున్నదో, ఉండినను మన్మథవాసనయు లేదో అట్టి గృహస్థుఁడైనను యతులలో గొప్పవాఁడును;

15. వందారులోకవరదంనరదంతినోపి
మంత్రేశ్వరస్యమహతోగురుతాంవహంతం।
మందారవృక్షమివసర్వజనస్యపాద
చ్ఛాయాంశ్రితస్యపరితాపమపాహరంతం॥

॥తా॥ భక్తజనవరదుఁడును, నరదంతి యను నాయకుఁగు మంత్రేశ్వరునికి (గొప్ప పతియను మంత్రశాస్త్రవేత్తకు) గురువును, పాదములనెడు [illegible] పారిజాతమువలె తాపముఁ బోగొట్టువాఁడును;

16. యస్తంత్రవార్తికమనేకవిచిత్రయుక్తి
సంశోభితంనిగమజీవనమాతతాన।

భట్టస్యతస్యబుధసంహతిసంస్తుతస్య
వేషాంతరంతునిగమాంతవచోవిచారి॥

॥తా॥ ఎవఁడు వేదములకాధారమగు యనేక విచిత్రయుక్తులచే ప్రకాశించు తంత్రవార్త్తికమొనర్చెనో యా పండితసన్నుతుఁడగు భట్టపాదునియొక్క మాఱు వేషము అగువాఁడును, వేదాంతవచనముల విచారించువాఁడును;

17. వేదశీర్షచయసారసంగ్రహం
పంచరత్నమరుణాచలస్యయః।
గుప్తమల్పమపిసర్వతోముఖం
సూత్రభూతమతనోదిమంగురుం॥

॥తా॥ ఎవఁడు వేదాంతసారముయొక్క చేరికయగునదియు, మఱుగు చేయబడి యల్పముగనుండినను అంతట వ్యాపించునదియగు అరుణాచల పంచరత్నమును సూత్రప్రాయముగ నొనర్చెనో యాగురుఁడును;

18. దేవవాచిసుతరామశిక్షితం
కావ్యగంధరహితంచయద్యపి।
గ్రంథకర్మణితథాపిసంస్ఫుర
ద్భాషితానుచరభావసంచయం॥

॥తా॥ సంస్కృతమును బాగుగ నభ్యసించనివాఁడైనను, కావ్యగంధము లేనివాఁడైనను, గ్రంథకార్యమున వచనములకు వెనుక నడుచు భావముల పుష్టిగలవాఁడును,

19. లోకమాతృకుచదుగ్ధపాయిన
శ్శంకరస్తవకృతోమహాకవేః।

ద్రావిడద్విజశిశోర్నటద్గిరః
భూమికాంతరమపారమేధసం॥

॥తా॥ లోకమాతయొక్క స్తన్యమును ద్రాగినవాఁడై శంకరగస్తుతి నొనర్చిన మహాకవియు, ద్రావిడబ్రాహ్మణశిశువును, నాట్యమాడుచున్న వాక్కులు గల వాఁడగు సంబంధమూర్తియొక్క మారువేషమును, అపార బుద్ధిగలవాఁడును;

20. భూతలేత్విహ తృతీయముద్భవం
క్రౌంచభూమిధరరంధ్రకారిణః।
బ్రహ్మనిష్ఠితదశాప్రదర్శనాత్
యుక్తివాదతిమిరస్యశాంతయే॥

॥తా॥ బ్రహ్మనిష్ఠగలవారియొక్క స్థితిని కనుబఱచి యుక్తివాదమను చీకటిని పోఁగొట్టుటకై జనించిన కుమారునియొక్క మూడవ యవతారమును;

21. కుంభయోనిముఖమౌనిపూజితే
ద్రావిడేవచసివిశ్రుతంకవిం।
దృష్టవంతమజరంపరంమహః
కేవలంధిషణయాగురుంవినా॥

॥తా॥ అగస్త్యుఁడు మున్నగు ఋషులచేత బూజింపబడిన ద్రవిడభాష యందు ప్రసిద్ధకవియు, గురువులేక కేవలము బుద్ధిచే నాశరహితమగు మాయకంటె పరంబగు తేజస్సును చూచినవాఁడును;

22. బాలకేపిజడగోపకేపివా
వానరేపిశునివాఖలేపివా।
పండితేపిపదసంశ్రితేపివా
పక్షపాతరహితంసమేక్షణం॥

॥తా॥ బాలునియందును, జడునియందును, గొల్లవానియందును, వానరము యందును, కుక్కయందును, దుర్జనునియందును, పండితునియందును, ఆశ్రితుని యందును, పక్షపాతము లేనివాఁడై సమమగు చూపుగలవాఁడును;

23. శక్తిమంతమపి శాంతిసంయుతం
భక్తిమంతమపి భేదవర్జితం।
వీతరాగమపి లోకవత్సలం
దేవతాంశమపి నమ్రచేష్టితం॥

॥తా॥ శక్తిగలవాఁడయ్యును శాంతికలవాఁడును, భక్తిగలవాఁడయ్యును భేదములేనివాఁడును, అనురాగములేనివాఁడైనను లోకమునందు వాత్సల్యము గల వాడును, దివ్యాంశగలవాఁడైనను అణకువజెందిన నడవడిగలవాఁడును;

24. ఏష యామి పితురంతికం మమా
న్వేషణం తు న విధీయతా మితి।
సంవిలిఖ్య గృహతో వినిర్గతం
శోణశైలచరణం సమాగతం॥

॥తా॥ నేను తండ్రియగు ఈశ్వరుని సన్నిధానమునకేగెదను, నన్ను వెదుకవద్దని వ్రాసి ఇంటనుండి బయలువెడలి యరుణగిరి జేరినవాఁడును;

25. ఈదృశం గుణగణైరభిరామం
ప్రశ్రయేణ రమణం భగవంతం।
సిద్ధలోకమహిమాన మపారం
పృష్టవానమృతనాథయతీంద్రః॥

॥తా॥ ఈలాటి వాఁడును, గుణములయొక్క గుంపుచే మనోహరుఁడును యగు రమణభగవంతుని అపారంబగు సిద్ధలోకమహిమనుగురించి అమృతనాథయతీంద్రుఁడడిగెను.

26. ఆహ తం స భగవాన నగవాసీ
సిద్ధలోకమహిమాతుదురూహః।
తేశివేనసదృశాశ్శివరూపా
శ్శక్నువంతిచవరాణ్యపిదాతుం॥

తా॥ అరుణగిరియందుండు రమణభగవంతుఁడమృతనాథయతికి సిద్ధుల మహిమ ఊహింపనలవిగానిదియు శివునితో సమానులును శివరూపులునయి వరముల నిచ్చుటకు గూడ సమర్థులగుచున్నారనియును వచించెను.

ఇతి శ్రీరమణగీతాసు బ్రహ్మవిద్యాయాం
యోగశాస్త్రే శ్రీరమణాంతేవాసినో
వాసిష్ఠస్య గణపతే రుపనిబంధే
అష్టదశోఽధ్యాయః.

ఇట్లు బ్రహ్మవిద్యయు యోగశాస్త్రమునగు
శ్రీరమణగీతలయందు శ్రీరమణశిష్యుఁడును
వాసిష్ఠుండునైన గణపతిచే జేయఁబడిన
గ్రంథమున పదునెనిమిదవ
అధ్యాయము.

శ్రీరమణార్పణమస్తు.

0

# ౦

శ్రీరమణాయనమః

---

# శ్రీ రమణ గీతా.

---

మదపేక్షామననం.

---

1. అవ్యక్తాద్వ్యక్తమేతద్వ్యక్తం జాతమశేషం।
యద్ధత్తేతదజస్రం యత్రాంతే లయమేతి॥

॥తా॥ అవ్యక్తమగు దేనినుండి సమస్తప్రపంచము పుట్టినదో, ఏ అవ్యక్తము ఆ వ్యక్తప్రపంచమును నిత్యమును ధరింపుచున్నదో, ఏ అవ్యక్తమునందు అంతమునందది లయమును బొందుచున్నదో;

2. ఆధారే ఖలు యస్మిన్ గోళానాం సహలక్షైః।
బ్రహ్మాండం ప్రతితిష్ఠత్యేతన్నిస్తులసత్వే॥

॥తా॥ ఈ బ్రహ్మాండము గోళముల లక్షలతో సహా నిరుపమాన సత్వముగల ఏ ఆధారమునందు నిలచియున్నదో;

3. సూర్యాదిగ్రహభాసాం యన్మూలం ఘనతేజః।
యద్బ్రహ్మాదిసురాణాం శక్త్యై శక్తిరుతాహో॥

॥తా॥ ఏ ఘనతేజస్సు సూర్యాదిగ్రహతేజస్సులకు మూలమో, ఎయ్యది బ్రహ్మాదిదేవతల శక్తికి కారణమో లేక శక్తిగానే యున్నదో;

4. జ్ఞాత్వా తత్వమసంగా భాసా యస్య రమంతే।
యజ్జ్ఞానేన సమస్తద్వైతేహాదితిజానాం॥

॥తా॥ సంగరహితులు తత్త్వమును దేని ప్రకాశముచే దెలిసికొని ఆనందించుచున్నారో, అసురప్రకృతిగలవారికి దేని మాయచే సమస్తమునందు ద్వైతబుద్ధి కలుగుచున్నదో;

5. యద్ధ్యాత్వాదృఢచిత్తాస్స్వాత్మానందనిమగ్నాః।
యన్నిష్ఠాఖిలముక్తిర్యః-చ్ఛబ్దోపితదర్థః॥

॥తా॥ దృఢచిత్తులు దేనిని ధ్యానించి స్వాత్మానందమునందు మునుగుచున్నారో, దేనియందు నిష్ఠ ముక్తికి కారణమో, ఎయ్యది శబ్దమైయుండియు దాని యర్థమై యున్నదో,

6. తద్బ్రహ్మప్రణవాఖ్యంచిత్తేధ్యానకృతే మే।
అశ్రాంతంరమణాఖ్యాంబిభ్రద్భాతుమదిష్టాం॥

॥తా॥ అట్టి ప్రణవపరబ్రహ్మము సంతతము నాచిత్తమునందు ధ్యానము నిమిత్తము నాకిష్టమగు రమణనామమును ధరించినదై భాసించునుగాక.

7. ఆధారేధృతమూలంహార్దాబ్జేకృతవాసం।
శీర్షాబ్జాయవహద్యత్పశ్చాదింద్రియశక్త్యై॥

॥తా॥ ఎయ్యది మూలాధారమునందు వేళ్లు దన్ని హృదయపద్మమున వసించుచున్నదై పిమ్మట సహస్రారమునకు ప్రవహించుచు, తరువాత ఇంద్రియ శక్తులకు కారణమగుచున్నదో;

8. దృష్ట్యాంతత్రపరాచ్యాంయద్దేహభ్రమకారి।
ఆవృత్తంతుపునర్యత్స్వాత్మైక్యానుభవాయ॥

॥తా॥ ఆ ఇంద్రియద్వారా గలిగిన పరాచీ దృష్టియందు ఎయ్యది దేహ భ్రమను కలుగ జేయుచున్నదో, ఎయ్యది తిరిగియు స్వజన్మస్థానమునకు (హృదయమునకు) ఆవృత్తమై స్వాత్మైక్యానుభవమునకు కారణమగుచున్నదో;

9. పశ్యద్వావిషయాఘంవిశ్రాంతంయమతాపహా।
ముక్త్యైసంస్థితమంతర్వృత్త్యైక్యానుభవేన॥

॥తా॥ విషయములను జూచినను లేక విశ్రమించియున్నను ఎయ్యది ఏక వృత్త్యనుభవముచే లోపల నిలిచినయెడల ముక్తికి గారణమగుచున్నదో.

10. ఆత్మజ్యోతిరిదంమేవిభ్రాణంరమణాఖ్యాం।
అశ్రాంతంస్ఫురతాత్తచ్ఛుద్ధంహార్దసరోజే॥

॥తా॥ రమణనామమును వహించు శుద్ధమగు ఆ ఆత్మజ్యోతిస్సు సంతతము నాహృదయపద్మమునందు స్ఫురించునుగాక.

11. యద్దీపాద్రమణాఖ్యాద్వ్యాప్తంగాణపతీషు।
వాణీభిత్తిషుధత్తేగీతాచిత్రవిలాసం॥

॥తా॥ ఎయ్యది రమణుడను దీపమునుండి వెలువడి గణపతివాక్కులనెడి గోడలయందు గీతయనెడి చిత్రరూపము ధరింపుచున్నదో;

12. యద్ధంతిచ్ఛవిజాలైరజ్ఞానాంతిమిరాణి।
తత్త్వంస్ఫురతాన్మేతారధ్యానసమాధౌ॥

॥తా॥ ఎయ్యది కాంతిజాలములచే అజ్ఞానమనెడి చీకట్లను పోగొట్టుచున్నదో, ఆ జ్యోతిస్తత్త్వము నా ప్రణవధ్యానసమాధియందు స్ఫురించునుగాక.

13. యాతాయాతవిలాసైరాధారేషుచశీర్షే।
సంచారంవిదధానంకించాంతర్బహిరాత్తం॥

॥తా॥ మూలాధారచక్రములందును సహస్రారమునందును యాతాయాతములచే సంచారముచేయునదియు, లోపలను బయటను వ్యాపించునదియు:

14. ఆలంబేనవిహీనం వ్యోమాభం పరిపూర్ణం
నిశ్శబ్దం ప్రణవాఖ్యం తద్బ్రహ్మ స్ఫురతాన్మే॥

॥తా॥ నిరాలంబము పరిపూర్ణము నిశ్శబ్దము ఆకాశసదృశమునగు ప్రణవ పరబ్రహ్మము నాకు స్ఫురించునుగాక.

15. జ్ఞానం భాతిపరోక్షం యత్తత్త్వశ్రవణేన।
యత్సాంగత్యవిశేషో హేతుస్స్యాదపరోక్షే।

॥తా॥ దేని తత్త్వమును వినిన వారలకు పరోక్షజ్ఞానము భాసించుచున్నదో, దేని సాంగత్యము పరోక్షజ్ఞానమునకు కారణమగుచున్నదో;

16. యచ్చింతాస్థిరముక్త్యైబ్రహ్మ తద్రమణాఖ్యం।
మామావృత్యసమంతాదానందేనిదదాతు॥

॥తా॥ దేనిచింత స్థిరముక్తికి కారణమగుచున్నదో ఆ రమణాఖ్యబ్రహ్మము అంతటను నన్నావరించి ఆనందమునందు ముంచునుగాక.

సర్వేపల్లినృసింహాయంభావంమనసాధాత్।
శ్లోకైర్గణపతిర్వాక్యంవ్యక్తం వితతాన॥

॥తా॥ సర్వేపల్లినృసింహుని మనోభావమును గణపతివాక్య శ్లోకములచే నీవిధముగ వ్యక్తము చేసినది.

శ్రీరమణార్పణమస్తు.

O

ఎ. వి. ప్రెస్, మదనపల్లె.

# శోధన పత్రము.

| భాగము | పఙ్క్తి | అశుద్ధము | శుద్ధము |
|---|---|---|---|

## శ్రీ అరుణాచలపంచరత్నం.

| భాగము | పఙ్క్తి | అశుద్ధము | శుద్ధము |
|---|---|---|---|
| 2 | 10 | ద్వీ | దీ |
| ,, | 13 | ఈ | ఈని |

## శ్రీరమణగీతా.

| భాగము | పఙ్క్తి | అశుద్ధము | శుద్ధము |
|---|---|---|---|
| 6 | 20 | థి | ధి |
| 19 | 8 | ఊ | ఉ |
| ,, | 8 | వగు | యోగు |
| 24 | 1 | యం | య |
| 26 | 10 | నిన | నని |
| 27 | 2 | ఈ | కు |
| 30 | 4 | దా | థా |
| 42 | 8 | తి | త |
| ,, | 19 | న్వ | న్య |
| 45 | 6 | దొ | దు |
| 46 | 4 | జ్య | జ్వ |
| 50 | 12 | ఫ | భ |
| ,, | 22 | యా | ఆ |
| ,, | 23 | మూ | యూ |
| 51 | 2 | త్రా | త్ర్యా |
| 53 | 3 | ము | ను |
| 54 | 2 | ధ | థ |
| 55 | 7 | రొు | రూ |
| ,, | 18 | జుది | దిజు |

| | | | |
|---|---|---|---|
| 56 | 3 | 31 | 21 |
| 58 | 15 | ధ | థ |
| 64 | 16 | శ్వ | ష్వ |
| 65 | 5 | ద్థి | ద్ధి |
| 67 | 9 | నస | సన |
| ,, | 14 | రా | యా |
| 68 | 6 | స్ధా | స్థా |
| 69 | 15 | శర్చ | శ్చర |
| 71 | 21 | 46 | 26 |
| ,, | 22 | సైతై | తేసై |
| 75 | 9 | ధ్య | ద్య |
| 79 | 15 | తః | తః। |
| ,, | 16 | త్ర। | త్ర |
| 83 | 8 | స్థ్యి | స్ధ్యి |
| 84 | 5 | స్ధ | స్థ |
| 86 | 10 | ఘ్యా | ద్యా |
| 87 | 13 | ణాం | ణా |
| 91 | 4 | క | క్త |
| ,, | 16 | శ్లేలా | శ్యాళ |
| 94 | ,, | కేశ్వవా | కేశ్వగా |
| ,, | 23 | శక్తిగలుగుయును | శక్తియుగలుగును. |
| 95 | 20 | దా | వా |
| 98 | 16 | ద్యాసవ | ద్యాసన |
| 101 | 5 | ష్ఠః | ష్టః |
| 104 | 8 | శ్వ | శ్వ |
| 109 | 14 | యుసుజ్ఞా | యగుఅజ్ఞా |
| 113 | 5 | ॥దా॥ | ॥తా॥ |
| ,, | 13 | (మును | (డును |
| ,, | 22 | ను, ఎ——ను, | మాత్సర్యములేనివాడును, ఎ |
| 115 | 18 | రా | లా |
| 116 | 13 | న్నద | న్నథ |
| 118 | 10 | ష్ట | ష్ఠ |